# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

బుధవారం, హైదరాబాద్ 12.02.2025 | 24 క్యారెట్లు 87,215.00 | కిలో వెండి 1,06,457.00 | 32 ℃ | సంపుటి:3 | సంచిక:113

www.vishalabharati.com




## రాజకీయాలకు అతీతంగా వర్గీకరణ

- న్యాయపరమైన చిక్కులు లేకుండా చేశాం
- మందకృష్ణతో భేటీలో సీఎం రేవంత్‌రెడ్డి
- ఎస్సీలను ఏ,బీ,సీ,డీలుగా వర్గీకరించాలి
- రిజర్వేషన్లలో కొన్ని లోపాలున్నాయి
- సీఎం రేవంత్‌కు ధన్యవాదాలు తెలిపిన మందకృష్ణ

..మిగతా 2 లో



## రేషన్ కార్డుల కోసం ఎగబడుతున్న జనం

- మీ సేవ కేంద్రాల వద్ద భారీగా క్యూలైన్స్
- కొత్తవి, మార్పులు చేర్పులకు దరఖాస్తులు
- గతంలో దరఖాస్తు చేయనివారికే అంటున్న ఆఫీసర్లు
- త్వరలో కొత్త కార్డులు ఇవ్వనున్న ప్రభుత్వం

2 లో

## జేఈఈ మెయిన్స్‌లో తెలంగాణ సత్తా

- సెషన్-1లో బనిబ్రత మజీకి వంద శాతం మార్కులు
- దేశవ్యాప్తంగా 14 మందికి వంద పర్సెంటైల్
- తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నుంచి ఒక్కొక్కరు

2 లో

# ఉప ఎన్నికలకు సిద్ధం కండి..



తెలంగాణలో ఉప ఎన్నికలపై బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం (ఫిబ్రవరి 11) స్టేషన్ ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లో కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గ తాజా రాజకీయ పరిస్థితులపై కేసీఆర్ ఆరా తీశారు. అనంతరం కేసీఆర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి పార్టీ మారిన ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు రావడం ఖాయమని కీలక వ్యాఖ్యలు చేశారు. ఉప ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు పార్టీ మారిన ఎమ్మెల్యేలకు బుద్ధి చెబుతారని అన్నారు. స్టేషన్ ఘనపూర్‌లోను ఉప ఎన్నిక వస్తుందని.. కడియం శ్రీహరి ఓడిపోయి మళ్లీ రాజయ్య ఎమ్మెల్యేగా గెలుస్తాడని కేసీఆర్ జోస్యం చెప్పారు. ఉప ఎన్నికలకు శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

**ఫిరాయింపు ఎమ్మెల్యేలపై వేటు పక్కా**

- 10 నియోజకవర్గాల్లో మళ్లీ ఎన్నికలొస్తాయి
- పార్టీ మారినోళ్లకు ప్రజలే బుద్ధి చెబుతారు
- స్టేషన్‌ఘన్ పూర్‌లో కడియంను ఓడిస్తాం
- రాజయ్య మళ్లీ ఎమ్మెల్యేగా గెలుస్తడు
- బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల ధైర్యం కోల్పోవద్దు
- ఎప్పుడూ నా సహకారం మీకుంటది
- మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్
- ఎర్రవెల్లి ఫాంహౌస్‌లో బీఆర్ఎస్‌లో చేరిన పలువురు నేతలు
- నెలాఖరులో భారీ బహిరంగ సభకు ప్లాన్

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

2023 నవంబర్‌లో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి పాలైన విషయం తెలిసిందే. బీఆర్ఎస్ పరాజయం చెందటంతో ఆ పార్టీకి చెందిన 10 మంది ఎమ్మెల్యేలు గులాబీ పార్టీకి గుడ్ బై చెప్పారు. బీఆర్ఎస్‌కు రాజీనామా చేసిన ఎమ్మెల్యేలు దానం నాగేందర్, తెల్లం వెంక్రటావు, కడియం శ్రీహరి, డాక్టర్ సంజయ్, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, కాలే యాదయ్య, అరికెపూడి గాంధీ, పోచారం శ్రీనివాస్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, గూడెం మహిపాల్ రెడ్డి అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని

..మిగతా 2 లో

### బీజేపీకి బీఆర్ఎస్ సపోర్ట్..?

- ఎమ్మెల్సీ ఎన్నికల్లో త్యాగం అందుకేనా
- పార్టీ నాయకుల్లో జోరుగా చర్చలు
- కాంగ్రెస్ ఓడించేందుకు కేటీఆర్ ప్లాన్
- కాంగ్రెస్‌బలం తగ్గితే తమ బలం పెరుగుతుందని అంచనాలు
- సర్కారుపై వ్యతిరేకత ఉందని చూపే యత్నాలు

2 లో



## కేటీఆర్ కవితను చూసి నేర్చుకో

- సర్వే చేయాలంటే ముందు దరఖాస్తు చేసుకోవాలి
- కాంగ్రెస్ సర్కారుపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు
- మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు

2 లో

# చికెన్ తినొద్దు

### తెలుగు రాష్ట్రాల్లో బర్డ్ ఫ్లూ కలకలం

- అప్రమత్తమైన తెలంగాణ సర్కార్
- ఇతర రాష్ట్రాల కోళ్లు రాకుండా అడ్డుకట్ట
- సరిహద్దుల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు
- వైరస్ వ్యాప్తి నిరోధానికి ముందు జాగ్రత్త చర్యలు
- కోళ్ల ఫారాల్లో వెటర్నరీ అధికారుల తనిఖీలు



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

తెలుగు రాష్ట్రాల్లో బర్డ్ ఫ్లూ కలకలం రేపుతోంది. పెద్ద ఎత్తున కోళ్లు చనిపోతుండటంతో చికెన్ తినే విషయంలో జాగ్రత్తగా ఉండాలని తెలంగాణ ప్రభుత్వం అడ్వయిజరీ జారీ చేసింది. కోళ్లకు సోకుతున్న వైరస్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఇప్పటికే ఏపీలో బర్డ్ ఫ్లూ వ్యాపించినట్లుగా గుర్తించారు. తెలంగాణకు కూడా వస్తుందేమోనని సర్కారు ముందస్తు చర్యలకు దిగింది. ఇతర రాష్ట్రాల నుంచి కోళ్లు రాకుండా అడ్డుకునేందుకు సరిహద్దుల్లో 24 చెక్‌పోస్ట్‌లు ఏర్పాటు చేసింది. ఏపీ నుంచి తెలంగాణకు వస్తున్న కోళ్ల

..మిగతా 2 లో



## నేటి నుంచి మినీ మేడారం జాతర

- 200 స్పెషల్ బస్సులు నడపనున్న ఆర్టీసీ
- 20 లక్షలకు పైగా భక్తులు వచ్చే అవకాశం
- అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన ప్రభుత్వం

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

ములుగు జిల్లాలో జరిగే సమ్మక్క సారలమ్మ మినీ మేడారం జాతరకు అన్ని ఏర్పాట్లు సిద్ధమయ్యాయి. బుధవారం నుంచి మినీ మేడారం జాతర ప్రారంభం కానుండగా, ప్రభుత్వపరంగా ఏర్పాట్లన్నీ చేశారు. కాగా ఈ జాతరకు

..మిగతా 2 లో


## కుంభమేళా నుంచి తిరిగొస్తూ.. 8 మంది హైదరాబాదీలు మృతి

- జబల్‌పూర్ వద్ద రోడ్డు ప్రమాదం
- మినీ బస్సును ఢీకొన్న సిమెంట్ లారీ
- స్పాట్‌లోనే ఏడుగురు మృతి.. ఆస్పత్రిలో ఒకరు
- హైదరాబాద్ నాచారం వాసులుగా గుర్తింపు
- ప్రమాద ఘటనపై సీఎం రేవంత్ దిగ్భ్రాంతి

విశాలభారతి, నేషనల్ బ్యూరో:

ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో కుంభమేళాకు వెళ్లిన కొందరు తెలుగు యాత్రికులు తిరుగు ప్రయాణంలో రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. వీరు ప్రయాణిస్తున్న మినీ బస్సును లారీ ఢీకొట్టింది. మధ్యప్రదేశ్‌లోని జబల్‌పుర్‌లో జరిగిన ఈ ఘటనలో ఏడుగురు అక్కడికక్కడే మృతిచెందగా.. మరొకరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చనిపోయినట్లు అధికారులు వెల్లడించారు. మృతులను హైదరాబాద్‌లోని నాచారం వాసులుగా గుర్తించారు. జబల్‌పుర్‌లోని సిహోరా

..మిగతా 2 లో



## జైల్లో పెడతామని బెదిరిస్తున్నా రేవంత్ రెడ్డితో పోరాటం చేస్తున్నా

- ఖమ్మం జిల్లాలో ఏకగ్రీవాలకు ముగ్గురు మంత్రుల యత్నం
- వారి కుట్రలను బీఆర్ఎస్ అడ్డుకుంటోంది
- అజయ్ వంటి నేతలు ఓడిపోవడం బాధాకరం
- స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

..మిగతా 2 లో





## ఏఐతో ఉద్యోగాలకు ఢోకా ఉండదు..

- కొత్త టెక్నాలజీతో కొత్త ఉద్యోగాల సృష్టి
- సుస్థిర లక్ష్యాల సాధనకు ఏఐ మార్గం
- దేశ ప్రజలకు ప్రధాని మోదీ భరోసా

2 లో

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

బుధవారం,
12.02.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## జేఈఈ మెయిన్స్‌లో తెలంగాణ సత్తా

విశాలభారతి, స్టేట్ బ్యూరో:జేఈఈ మెయిన్స్ సెషన్-1 ఫలితాలు మంగళవారం విడుదలయ్యాయి. తెలంగాణ విద్యార్థి బనిబ్రత మజీ 300లకు 300 మార్కులతో సత్తా చాటారు. దేశవ్యాప్తంగా 14 మంది విద్యార్థులు 300 మార్కులు సాధించగా, తెలంగాణ నుంచి ఒకే ఒక్క విద్యార్థి బనిబ్రత మజీ వంద శాతం మార్కులతో ఆలిండియా ఓపెన్ కోటా టాపర్‌లలో ఒకడిగా నిలిచాడు. ఈ 14 మందిలో ఏపీకి చెందిన గుత్తికొండ సాయిమనోజ్ఞ ఒక్కరే అమ్మాయి. అత్యధికంగా రాజస్థాన్ నుంచి ఐదుగురికి వంద శాతం మార్కులు వచ్చాయి. జేఈఈ మెయిన్ -1 పరీక్షలను జనవరి 22 నుంచి 29 తేదీ వరకు నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ పరీక్షకు దేశవ్యాప్తంగా 13,11,544 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా, 12,58,136 మంది పరీక్షకు హాజరయ్యారు. ప్రస్తుతం పేపర్ -1(బీఈ, బీటెక్) ఫలితాలు విడుదల చేయగా, పేపర్ -2 (బీఆర్క్, బీ ప్లానింగ్) ఫలితాలను తర్వాత విడుదల చేయనున్నట్టు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్టీఏ) ప్రకటించింది.

# ఉప ఎన్నికలకు సిద్ధం కండి..

తరువాయి భాగం

బీఆర్ఎస్ సుప్రీం కోర్టును ఆశ్రయించింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఇప్పటికే పార్టీ ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలకు అసెంబ్లీ సెక్రటరీ నోటీసులు జారీ చేసి.. పార్టీ మార్పుకు గల కారణాలను లిఖితపూర్వకంగా సమర్పించాలని ఆదేశించారు. బీఆర్ఎస్ నేతలు దాఖలు చేసిన వేర్వేరు పిటిషన్లపై సుప్రీం కోర్టులో విచారణ నడుస్తోంది. సుప్రీం కోర్టులో తీర్పు తమకు అనుకూలంగా వస్తుందని.. ఎమ్మెల్యేలు పార్టీ మారిన నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు ఖాయమని బీఆర్ఎస్ శ్రేణులు ధీమాగా ఉన్నారు. ఈ నేపథ్యంలోనే కేసీఆర్ పై విధంగా కామెంట్స్ చేశారు. తెలంగాణలో ఉప ఎన్నికలు వస్తాయంటూ కేసీఆర్ చేసిన వ్యాఖ్యలు స్టేట్ పాలిటిక్స్‌లో హాట్ టాపిక్‌గా మారాయి.

**ఫిబ్రవరిలో భారీ బహిరంగ సభ..**

ఫిబ్రవరి చివర్లో భారీ బహరంగ సభ పెట్టుకుందామని.. మన సత్తా ఏంటో చూపిద్దామని గతంలో కార్యకర్తలకు కేసీఆర్ చెప్పారు. దీన్ని బట్టి కేసీఆర్ జనాల్లోకి వచ్చేందుకు సిద్ధమవుతున్నట్టు అర్థమవుతోంది. దానికి ఉప ఎన్నికలు వేదిక కానున్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన మొదట్లోనే కనీసం ఏడాది సమయం ఇచ్చిన తర్వాత స్పందిస్తామని కేసీఆర్ చెప్పారు. ఇప్పుడు ఏడాది పూర్తి కావడంతో జనంలోకి రావాలనుకుంటున్నట్టు తెలుస్తోంది. ఒకవేళ సుప్రీంకోర్టు పార్టీ మారిన ఎమ్మెల్యేలపై వేటు వేస్తే ఉప ఎన్నికలు వచ్చే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఉప ఎన్నికలను పురస్కరించుకుని కేసీఆర్ భారీ బహిరంగ సభకు ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది.

# రేషన్ కార్డుల కోసం ఎగబడుతున్న జనం

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

కొత్త రేషన్ కార్డుల కోసం ఇకపై మీసేవ కేంద్రాల్లో కూడా దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించడంతో.. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మీసేవ కేంద్రాలు కిటకిటలాడుతున్నాయి. ఉదయం 8 గంటల నుంచే ప్రజలు మీసేవ కార్యాలయాల ముందు క్యూ కడుతున్నారు. అయితే పౌరసరఫరాల శాఖ అధికారుల నుంచి మీసేవ కార్యాలయాలకు ఆదేశాలు అందడం ఆలస్యమైంది. ఎట్టకేలకు ఆదేశాలు రావడంతో సోమవారం సాయంత్రం నుంచి పౌరులకు మీసేవలో కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు ప్రక్రియ ప్రారంభించారు. మంగళవారం ఈ కార్యక్రమం మరింత చురుగ్గా సాగింది. రేషన్ కార్డుల కోసం ఇదివరకే దరఖాస్తు చేసుకున్న వాళ్లు మరోసారి మీసేవకు వెళ్లి అప్లయ్ చేయాల్సిన అవసరం లేదు. ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోని వాళ్లు మాత్రమే మీసేవకు వెళ్లాలని అధికారులు సూచిస్తున్నారు. ప్రజావాణి, ప్రజాపాలన, కులగణన, మీసేవ.. ఇలా ఏ మాధ్యమం ద్వారా రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ అవన్నీ సెంట్రల్ సిస్టమ్ కు వెళ్తాయని, అక్కడ్నుంచి పూర్తిస్థాయిలో పరిశీలన జరిగిన తర్వాత రేషన్ కార్డు జారీ అవుతుందని తెలిపారు అధికారులు. అర్హులు కాని వాళ్లు కూడా రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేస్తున్నారని, దాని వల్ల సమయం వృధా అవుతుందని చెబుతున్నారు.

# చికెన్ తినొద్దు

తరువాయి భాగం

వాహనాలను వెనక్కి పంపుతున్నారు. చికెన్ ప్రియులకు, కోళ్ల పెంపకందారులకు, చికెన్ వ్యాపారులకు తెలంగాణ ప్రభుత్వం షాకింగ్ వార్నింగ్ జారీ చేసింది. కోళ్లకు సోకుతున్న బర్డ్ ఫ్లూ వైరస్ పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. ఇప్పటికే ఏపీలోని ఉభయ గోదావరి జిల్లాలతో పాటు ఇతర జిల్లాల్లో భారీ సంఖ్యలో కోళ్ల మరణాలకు ఏవియన్ ఇన్ ఫ్లూయెంజా (హెచ్ 5ఎన్1 - బర్డ్ ఫ్లూ) వైరస్ కారణమని నిర్ధారించారు. ఈ వ్యాధి కోళ్లలో వేగంగా వ్యాపిస్తూ తెలంగాణకు కూడా విస్తరించనుందన్న సమాచారం నేపథ్యంలో కొన్ని రోజులు కోళ్ల పెంపకం, మాంసం వినియోగం పట్ల జాగ్రత్తలు పాటించాలని తెలంగాణ ప్రభుత్వం ప్రజలను హెచ్చరించింది. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు ఇచ్చిన సూచనలను పరిగణలోకి తీసుకుని ముందస్తుగా జాగ్రత్తగా ఈ హెచ్చరికలు జారీ చేస్తున్నట్లుగా తెలంగాణ పశు సంవర్ధక, మత్స్యశాఖ విభాగం తెలిపింది.

**ఫౌల్ట్రీల్లో అధికారుల తనిఖీలు..**

కోళ్లు, ఇతర జంతువులలో సంభవించే అనుమానస్పద, వైరస్ మరణాల వివరాల పట్ల కలెక్టర్లు, వివిధ ప్రభుత్వ శాఖలు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించింది. కోళ్ల పెంపకందారులు, పౌల్ట్రీ పరిశ్రమ ప్రతినిధులతో సమావేశమై బర్డ్ ఫ్లూ వ్యాప్తి, తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై అధికారులు అవగాహన కల్పించాలని పేర్కొంది. జిల్లాలోని కోళ్ల ఫారాల్లో కోళ్లు చనిపోతే వెంటనే సంబంధిత వెటర్నీ దవాఖానలో సమాచారం ఇవ్వాలని యాజమానులకు సూచించారు. ఇప్పటికే బర్డ్ ఫ్లూ వ్యాధిపై ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం సూచించిన నేపథ్యంలో జిల్లాలోని కోళ్ల ఫారాల యాజమానులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వెటర్నీ అధికారులు తనిఖీలకు వచ్చినప్పుడు సహకరించాలని, ప్రతి సమాచారం అందించాలని కోళ్ల ఫారాల యాజమానులకు కలెక్టర్లు సూచించారు. మరోవైపు బర్డ్ ఫ్లూ వ్యాపిస్తున్న నేపథ్యంలో ఇతర రాష్ట్రాల నుంచి తెలంగాణలోకి కోళ్లు, గుడ్లు, పౌల్ట్రీ ఫీడ్ (కోళ్ల దానా) దిగుమతులను పశుసంవర్ధక శాఖ నిషేధించినట్లు తెలుస్తోంది. అవి ఇతర రాష్ట్రాల నుంచి రావడం ద్వారా వైరస్ వ్యాపించే అవకాశం ఉంటుందని ఈ చర్యలు తీసుకున్నట్లు సమాచారం. అయితే బర్డ్ ఫ్లూ వైరస్ అధిక ఉష్ణోగ్రతలో బతకలేదని.. కోడి మాసం, గుడ్లను బాగా ఉడకబెట్టి తింటే ఎలాంటి ప్రమాదం ఉండదని నిపుణులు చెబుతున్నారు. అధికారులు మాత్రం బర్డ్ ఫ్లూ వైరస్ పట్ల అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేస్తున్నారు.

# కుంభమేళా నుంచి తిరిగొస్తూ.. 8 మంది హైదరాబాదీలు మృతి

తరువాయి భాగం

సమీపంలో మంగళవారం ఉదయం 8.30 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. సిమెంట్ లోడ్‌తో వెళ్తోన్న లారీ హైవే పైకి రాంగ్ రూట్ లో రావడంతో ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. మినీ బస్సులో చిక్కుకున్న మరికొందరు యాత్రికులను స్థానికులు కాపాడి బయటకు తీశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాద సమయంలో మినీ బస్సులో 14 మంది ఉన్నారు. క్షతగాత్రులను సిహోరా ఆసుపత్రికి తరలించారు. వీరిలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదానికి గురైన వాహనం నంబరు AP29 W 1525గా గుర్తించారు. మినీ బస్సు రిజిస్ట్రేషన్ ఆధారంగా ప్రమాదానికి గురైన వారు ఏపీ వాసులు అయి ఉంటారని తొలుత పోలీసులు భావించారు. తర్వాత మృతదేహాల వద్ద దొరికిన ఆధారాలతో మృతులను నాచారం వాసులుగా గుర్తించినట్లు పోలీసులు వెల్లడించారు.

**సీఎం రేవంత్ దిగ్భ్రాంతి**

రోడ్డు ప్రమాదంపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ఆయన తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని..గాయపడిన వ్యక్తి కుటుంబానికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు.

# నేటి నుంచి మినీ మేడారం జాతర



తరువాయి భాగం

దాదాపు 20 లక్షలకు పైగా భక్తులు తరలి వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ మేరకు భక్తుల సౌకర్యార్థం మేడారం వరకు ప్రత్యేక బస్సులు నడిపేందుకు ఆర్టీసీ సిద్ధమైంది. అందుకు వరంగల్ రీజియన్ పరిధిలోని బస్ డిపోల నుంచి ప్రత్యేక బస్సులు నడిపించేందుకు ఆర్టీసీ అధికారులు ఏర్పాట్లు చేశారు. ప్రధానంగా వరంగల్ నగరంలోని హనుమకొండ, వరంగల్ బస్టాండ్ నుంచే ఎక్కువ మంది భక్తులు ఆర్టీసీ సేవలు వినియోగించుకునే అవకాశం ఉండగా, వరంగల్ 1, వరంగల్-2 డిపోలతో పాటు హనుమకొండ డిపోలకు చెందిన బస్సులతో మేడారం స్పెషల్ ట్రిప్స్ నడిపేందుకు అధికారులు సిద్ధమయ్యారు.

**మహా జాతరకు భిన్నంగా మినీ జాతర..**

మినీ జాతర పేరుతో మేడారంలో జరిగే జాతర మహా జాతరకు భిన్నంగా జరుగుతుంది. సమ్మక్క సారలమ్మల పూజారులు అమ్మవార్ల గద్దెలను శుద్ధిచేసి ప్రత్యేక పూజలు చేసి అమ్మవార్లను కొలిచే పండుగలను మినీ జాతరగా పేర్కొంటారు. బుధవారం సారలమ్మ పండుగ నేపథ్యంలో కొండాయిలోని గోవిందరాజులు గుడిలో, పూనుగల్లలోని పైగిడ్దరాజుల గుడితోపాటు కన్నెపెల్లి లోని సారలమ్మ ఆలయాన్ని శుద్ధి చేసి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పూజారులు మేడారం ఆలయానికి చేరుకొని సార్లమ్మ గద్దెను శుద్ధి చేసి ప్రత్యేక పూజలు చేస్తూ అక్కడే జాగారం చేస్తూ అమ్మవార్లను కొలుస్తారు. ఇలా 12వ తేదీన సారలమ్మ అమ్మవారి గద్దె, 13వ తేదీన సమ్మక్క గద్దె శుద్ధి చేసి సమ్మక్కసారలమ్మలకు భక్తులు మొక్కులు సమర్పించుకునేందుకు అనుమతులు ఇవ్వాలని కోరుతూ పూజలు నిర్వహించి 14 శుక్రవారం, 15 శనివారం న మొక్కులు చెల్లించుకుంటారు. ఇలా నాలుగు రోజుల మినీ జాతర ఘట్టం నేటి నుండి మొదలుకానుంది.

# కేటీఆర్ కవితను చూసి నేర్చుకో

- సర్వే చేయాలంటే ముందు దరఖాస్తు చేసుకోవాలి
- సర్వేలో ఎక్కడ తప్పులు జరిగాయో చెప్పాలి
- కాంగ్రెస్ సర్కారుపై తప్పడు ప్రచారం చేస్తున్నారు
- పదేళ్లలో దేవాలయ భూములు కబ్జా
- బీజేపీ నేతల ఈటల రాజేందర్‌పై త్వరలో విచారణ
- మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే పై కేటీఆర్ వ్యాఖ్యలకు మంత్రి కొండా సురేఖ కౌంటర్ ఇచ్చారు. రీ సర్వే చేయాలని కేటీఆర్ అంటున్నారని, కానీ సర్వే చేయాలంటే ముందు కేటీఆర్ దరఖాస్తు చేసుకోవాలి కదా అని ప్రశ్నించారు. రీ సర్వే అంటున్న కేటీఆర్.. తన చెల్లి కవితను చూసి నేర్చుకోవాలని హితవు పలికారు. సర్వే, ప్రొఫార్మా లో ఎక్కడ తప్పులు జరిగాయో కేటీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేలలో అసంతృప్తి ఉంది అని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి అన్నారు. అయినా అసంతృప్తి అనేది తనకు తెలియదని, ఈ విషయంలో తాను ఎవరినీ ఎంకరేజ్ చేయడంలేదని అన్నారు. దేవాదాయ శాఖ లో ఉద్యోగుల కొరత ఉందని, అడ్మినిస్ట్రేషన్ కు ఇబ్బంది అవుతున్నందు వల్ల రెవెన్యూ ఉద్యోగులను తీసుకుంటున్నట్లు తెలిపారు. రెవెన్యూ శాఖ ఉద్యోగులను తీసుకోవడం ఇప్పుడు కొత్తేమీ కాదని అన్నారు. లీగల్ లిటిగేషన్స్ లేని దేవాదాయ శాఖ భూములను మొదటి దశలో సర్వే చేయాలని అదేశించినట్లు మంత్రి సురేఖ తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడెక్కడ కుంభాభిషేకాలు చేయాలో లిస్ట్ తియ్యాలని ఆదేశాలు ఇచ్చామని.. కాళేశ్వరంలో కుంభాభిషేకం చేయక 42 ఏళ్లు అవుతుందని గుర్తు చేశారు. ఫారెస్ట్ డిపార్ట్ మెంట్ లో సర్వేయర్ల ప్రొటెక్షన్ పై ఎలాంటి ఫిర్యాదులు లేవని, గత పదేళ్ళలో దేవాదాయ శాఖ భూములు కబ్జా అయ్యాయని తెలిపారు. బీజేపీ నేత ఈటెల రాజేందర్ పై త్వరలోనే విచారణ జరుగుతుందని మంత్రి అన్నారు. బీసీ సర్వే తో ప్రభుత్వానికి పేరు వస్తుందనే BRS నేతలు విమర్శలు చేస్తున్నారని అన్నారు. బీసీ రిజర్వేషన్ల విలువ ఇప్పుడే అర్థం కాదని.. అమలు చేశాక తెలుస్తుందని తెలిపారు. తమ ప్రభుత్వంలో ఉద్యోగాలు, ఇతర అంశాల్లో బీసీలకు న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు.

# బీజేపీకి బీఆర్ఎస్ సపోర్ట్..?

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండాలని బీఆర్ఎస్ పార్టీ సంచలన నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. పోటీకి పలువురు ఆసక్తి చూపినా వారికి బీఫామ్‌లు ఇవ్వలేదు. దీంతో పలువురు ఇండిపెండెంట్‌గా నామినేషన్లు దాఖలు చేశారు. అయితే పదేళ్లుగా అధికారంలో ఉండి.. ఉద్యమ పార్టీగా గుర్తింపు పొందిన బీఆర్ఎస్ పోటీ నుంచి విరమించుకోవడంతో ఆ పార్టీ నాయకుల్లో రకరకాల చర్చలు జరుగుతున్నాయి. పక్కా వ్యూహం ప్రకారం కాంగ్రెస్‌ను ఓడించేందుకే పోటీ నుంచి వెనక్కు తగ్గారని కొందరు అంటుండగా,, మరికొందరమే బీజేపీకి పరోక్షంగా మద్దతు ఇచ్చేందుకు పోటీ నుంచి తప్పుకున్నట్లు చర్చించుకుంటున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడిస్తే ప్రజల్లో ఆ పార్టీపై తీవ్ర వ్యతిరేకత ఉందనే భావనను రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం చేయొచ్చనే ఆలోచనలో బీఆర్ఎస్ నాయకత్వం ఉన్నట్లు పొలిటికల్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. మరోవైపు కాంగ్రెస్ పార్టీ బలహీనపడితే తమ పార్టీ తిరిగి బలం పుంజుకుంటుందని.. ఇతర పార్టీలోకి తమ నేతలు వెళ్లకుండా అడ్డుకట్ట వేయడంతో పాటు కాంగ్రెస్, బీజేపీలోని అసంతృప్త నేతలను తమ పార్టీలో చేర్చుకునేందుకు ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. నాలుగు ఉమ్మడి జిల్లాలు, 42 అసెంబ్లీ, 6 పార్లమెంట్ స్థానాల్లో ప్రభావం చూపించే ఈ ఎన్నికల్లో ప్రధాన ప్రతిపక్ష పార్టీ అయిన బీఆర్ఎస్ పోటీ చేయకపోవడం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ నాలుగు జిల్లాల నుంచే ఆ పార్టీ చీఫ్ కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీశ్, కవితలు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అయితే ఇక్కడ బీఆర్ఎస్ నుంచి పోటీ చేసేందుకు పలువురు నేతలు పోటీ పడినప్పటికీ.. కేసీఆర్‌మాత్రం ఎవరికీ అవకాశం ఇవ్వలేదని తెలుస్తోంది.

**ఉప ఎన్నికలపై బీఆర్ఎస్ ధీమా**

మరోవైపు బీఆర్ఎస్ పోటీలో లేకపోవడం వెనుక పెద్ద స్కెచ్ ఉందని పార్టీ నేతలు చర్చించుకుంటున్నారు. సీఎం రేవంత్‌రెడ్డిని టార్గెట్ చేస్తూ బీజేపీ అభ్యర్థులకు వెనుక నుంచి మద్దతు ఇచ్చి గెలిపించడం ద్వారా కాంగ్రెస్‌ను దెబ్బకొట్టాలని బీఆర్ఎస్ ప్లాన్‌గా తెలుస్తోంది. బీజేపీ గెలిచి, కాంగ్రెస్ ఓడిపోతే ప్రజల్లో ఆ పార్టీ ప్రాభల్యం తగ్గుతుందని బీఆర్ఎస్ భావిస్తోంది. దీనికి తోడు పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడటం ఖాయమని బీఆర్ఎస్ భావిస్తోంది. అప్పుడు రాబోయే ఉప ఆ ఎన్నికల్లో ఖచ్చితంగా బీఆర్ఎస్ గెలుస్తుందని ఆ పార్టీ నాయకత్వం ధీమాగా ఉంది. తద్వారా కాంగ్రెస్ పని అయిపోయిందనే సంకేతాన్ని ప్రజల్లోకి పంపించాలని బీఆర్ఎస్ ప్లాన్ వేసినట్లుగా తెలుస్తోంది.

# రాజకీయాలకు అతీతంగా వర్గీకరణ

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై జస్టిస్ షమీమ్ అక్తర్ నేతృత్వంలోని ఏకసభ్య కమిషన్ సిఫారసులను శాసనసభ ఆమోదించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ కలిశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు కే కేశవరావు, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, మాదిగ ఉపకులాల ప్రతినిధులతో కలిసి సీఎంతో సుమారు రెండు గంటలపాటు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, సుప్రీంకోర్టు తీర్పు రాగానే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై అసెంబ్లీలో చర్చించామని గుర్తు చేశారు. రాజకీయ ప్రయోజనాలకు అతీతంగా మేలు చేస్తామని, మాదిగ, మాదిగ ఉపకులాలకు మేలు చేసే లక్ష్యంతో ఉన్నామని పేర్కొన్నారు. కేబినెట్ సబ్‌కమిటీ, న్యాయకమిషన్ వేసి అధ్యయనం చేయించామని, వేగంగా నివేదిక తీసుకుని, కేబినెట్‌లో చర్చించి, అసెంబ్లీలో ప్రవేశపెట్టామని తెలిపారు. ఎలాంటి న్యాయపరమైన చిక్కులు లేకుండా చేశామని అన్నారు.

# జైల్లో పెడతామని బెదిరిస్తున్నా రేవంత్ రెడ్డితో పోరాటం చేస్తున్నా

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

ఏడాది కాలంగా కేసులు పెట్టి వేధిస్తున్నా, విచారణల పేరిట పిలిచి జైల్లో పెడతామని బెదిరిస్తున్నా ప్రజా సమస్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పోరాటం చేస్తున్నామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ప్రజా వ్యతిరేక పాలనపై ఇక ముందు కూడా కొట్లాడతామన్నారు. హైదరాబాద్‌లోని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ నివాసంలో జరిగిన ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలీసులను అడ్డం పెట్టుకొని ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకగ్రీవానికి కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. వారి కుట్రల్ని బీఆర్ఎస్ కార్యకర్తలు అడ్డుకుంటారని అన్నారు. ఖమ్మం జిల్లాలో 2014 తర్వాత బీఆర్ఎస్ ఎంతో అభివృద్ధి చేసిందన్నారు. పువ్వాడ అజయ్ వంటి నాయకులు ఓడిపోవడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు అరచేతిలో స్వర్గం చూపించి అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. ఖమ్మం జిల్లాలో ప్రత్యేక రాజకీయ సమీకరణాల కారణంగా పార్టీ ఓడిపోయిందని ఆయన అన్నారు. బీఆర్ఎస్ ఓడిపోయినప్పటికీ నిత్యం ప్రజల్లోనే ఉంటోందన్నారు. ఖమ్మంలో ఇటీవల వరదలు వస్తే అందరికీ పువ్వాడ అజయ్ గుర్తుకువచ్చాడన్నారు. వరదల సమయంలో జిల్లా మంత్రుల వల్ల పైసా ఉపయోగం కనిపించలేదని విమర్శించారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా లేకపోవడంతో ఎంతో నష్టపోయామనే అభిప్రాయంతో తెలంగాణ ప్రజలు ఉన్నారని ఆయన అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. త్వరలో తాను ఖమ్మంలో పర్యటిస్తానని కేటీఆర్ అన్నారు.

# ఏఐతో ఉద్యోగాలకు ధోకా ఉండదు..

విశాలభారతి, నేషనల్ బ్యూరో:

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రస్తుతం గ్లోబల్ ఏఐ సమ్మిట్ లో పాల్గొనేందుకు ఫ్రాన్స్ పర్యటనలో ఉన్నారు. మంగళవారం పారిస్ నుండి ఏఐ ప్రయోజనాల గురించి ఆయన ప్రపంచానికి తెలియజేశారు. కృత్రిమ మేధస్సు (ఏఐ) కారణంగా ప్రతి ఒక్కరూ ఉద్యోగాలు కోల్పోతారనే ఊహాగానాలు ఉన్నాయని కానీ కొత్త సాంకేతికత కొత్త అవకాశాలను సృష్టిస్తుందనడానికి చరిత్ర సాక్ష్యంగా ఉందని ప్రధాని మోదీ అన్నారు. ఈ శిఖరాగ్ర సమావేశంలో వివిధ దేశాల అధ్యక్షులు పాల్గొంటున్నారు. ఏఐ పెరుగుతున్న ప్రభావం .. దాని వల్ల కలిగే అవకాశాలు, ముప్పులు ఈ శిఖరాగ్ర సమావేశంలో చర్చనీయాంశాలుగా ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా ప్రజలు ఏఐ వల్ల పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు కోల్పోతారని ఆందోళన చెందుతున్నారు. కొత్త టెక్నాలజీ రాక కొత్త ఉద్యోగ అవకాశాలను సృష్టిస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గ్లోబల్ ఫోరం ద్వారా ప్రపంచం మొత్తానికి వివరించడానికి ప్రయత్నించారు.కొత్త టెక్నాలజీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)గురించి ప్రజల్లో నెలకున్న భయాలను తొలగించడానికి ప్రయత్నించారు ప్రధాని నరేంద్ర మోదీ. పారిస్‌లో జరిగిన ఏఐ సమ్మిట్ లో ప్రసంగించిన ఆయన కొత్త టెక్నాలజీని గట్టిగా సమర్థిస్తూనే, కృత్రిమ మేధస్సు వల్ల ఉద్యోగాలు కోల్పోతున్నారనే ఊహాగానాలు ఉన్నాయని అయితే కొత్త టెక్నాలజీ కొత్త ఉపాధి, ఉద్యోగ అవకాశాలను కూడా సృష్టించిందనే చరిత్ర సాక్షి అని ఆయన అన్నారు. పారిస్‌లోని గ్రాండ్ పలైస్‌లో జరిగిన AI యాక్షన్ సమ్మిట్‌ను ఉద్దేశించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రసంగించారు.దీనికి సంబంధించి 'ఒక సాధారణ ప్రయోగంతో ప్రారంభిస్తాను అంటూ చెప్పుకొచ్చారు. మీరు మీ వైద్య నివేదికను AI యాప్‌కి అప్‌లోడ్ చేస్తే అది మీ ఆరోగ్యానికి దాని అర్థం ఏమిటో ఎటువంటి పరిభాష లేకుండా సరళమైన భాషలో వివరించగలదు.

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

బుధవారం,
12.02.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com













# సీనియర్‌జట్టుకు వరల్డ్ కప్ అందిస్తా

- అదే నా జీవిత ఆశయం
- అండర్–19 టీ20 వరల్డ్ కప్ స్టార్ గొంగడి త్రిష
- త్రిషను ఘనంగా సత్కరించిన ఏఆర్‌కే ఫౌండేషన్
- యువ అథ్లెట్లకు త్రిష ఒక ప్రేరణ
- గత ఆరేళ్లుగా ఆమె ప్రయాణంలో మేం భాగమయ్యాం
- ఏఆర్‌కే గ్రూప్ చైర్మన్, ఎండీ గుమ్మి రామ్ రెడ్డి



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

భారత సీనియర్ మహిళల జట్టుకు ప్రపంచకప్ అందించడమే తన ఆశయమని అండర్19 టీ20 వరల్డ్‌కప్ స్టార్, హైదరాబాద్ యువ ఆల్‌రౌండర్ గొంగడి త్రిషా రెడ్డి వెల్లడించింది. మంగళవారం ఏఆర్‌కే ఫౌండేషన్ త్రిషను ఘనంగా సత్కరించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఏఆర్‌కే గ్రూప్ నిరంతర మద్దతు, ప్రోత్సాహానికి కృతజ్ఞతలు తెలియజేసింది. "తన పై నమ్మకం ఉంచి, తన ప్రయాణానికి తోడ్పాటు అందించినందుకు ఏఆర్‌కే గ్రూప్‌కు తాను చాలా కృతజ్ఞురాలను. ముఖ్యంగా గుమ్మి రామ్ రెడ్డి సార్ కు కృతజ్ఞతలు, ఆయన సంవత్సరాలుగా అనేక సమావేశాలలో నన్ను చాలా ప్రేరేపించారు. ఈ గుర్తింపు తనను మరింత కష్టపడి పనిచేయడానికి, తన దేశాన్ని గర్వపడేలా చేయటానికి తన వంతు తోడ్పాటు అందిస్తుంది" అని ఆమె వ్యాఖ్యానించారు. భారత బ్యాడ్మింటన్ చీఫ్ కోచ్ పుల్లెల గోపీచంద్, బీసీసీఐ మాజీ చీఫ్ సెలెక్టర్ ఎమ్మెస్కే ప్రసాద్, టీఎస్‌పీఎస్సీ మాజీ చైర్మన్ జనార్ధన్‌రెడ్డి, మాజీ డీజీపీ మహేందర్ రెడ్డి, ఏఆర్‌కే గ్రూప్ చైర్మన్ రామ్‌రెడ్డి, అంజనీ విష్ణు హోల్డింగ్స్ & శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ కలిదిండి వెంకట విష్ణు రాజు, చైర్మన్, ఇతర ప్రముఖులు త్రిషపై ప్రశంసల వర్షం కురిపించారు. భారత్ మహిళల సీనియర్ కేటగిరీలో టీమిండియా ఇప్పటివరకు వన్డే, టీ20 వరల్డ్ కప్‌లను నెగ్గలేదు, ఆ వెలితిని తీర్చి ప్రపంచకప్ అందించడమే తన ఆశయమని త్రిష చెప్పింది. త్రిష వంటి క్రికెటర్లు అరుదుగా లభిస్తారని, ఆమె మరింత ఎత్తుకు ఎదగాలని గోపీచంద్ ఆకాంక్షించాడు. త్రిషను స్ఫూర్తిగా తీసుకొని మరింత మంది మహిళా క్రికెటర్లు అంతర్జాతీయ స్థాయికి చేరాలని ఎమ్మెస్కే సూచించాడు.

## ఆమెకు మద్దతివ్వడం గర్వంగా భావిస్తున్నాం: రామ్‌రెడ్డి

ఈ కార్యక్రమంలో ఏఆర్‌కే గ్రూప్ చైర్మన్, ఎండీ గుమ్మి రామ్ రెడ్డి మాట్లాడుతూ.. "అండర్ -19 ప్రపంచ కప్ 2025లో జి త్రిష సాధించిన విజయం పట్ల మేము సంతోషిస్తున్నాము. గత 6 సంవత్సరాలుగా మేము ఆమె ప్రయాణంలో భాగమయ్యాము. ఆమె ఆట పట్ల దృఢ సంకల్పం, దృష్టి కేంద్రీకరించింది. లెక్కలేనంత మంది యువ అథ్లెట్లకు ఆమె ఒక ప్రేరణ. ఆమె అవిశ్రాంతమైన శ్రేష్ఠత, అండర్ -19 టీ20 ప్రపంచ కప్‌లో భారతదేశం విజయానికి ఆమె చేసిన కృషి ఏఆర్‌కే గ్రూప్‌లో మేము అనుసరించే విలువలకు ఉదాహరణగా నిలుస్తాయి. ఆమె విజయాలకు మద్దతు ఇవ్వడం, వేడుక జరుపుకోవడం గౌరవంగా భావిస్తున్నాము" అని అన్నారు.













## పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయకి ఘన నివాళులు

చౌటుప్పల్, విశాలభారతి:

పట్టణ కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ ఆధ్వర్యంలో రాష్ట్రీయ స్వయంసేవక్ మాజీ అధ్యక్షులు,పార్టీ హైందవ రాష్ట్రం సిద్ధాంతకర్త. పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షురాలు వారి సేవలను గుర్తు చేస్తూ భారతీయ జన సంగ్ కు సిద్ధాంతాలు లేవన్న వారి నోర్లు మూయించడానికి ఏకాత్మత మానవత వాదం అనే సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల అధ్యక్షులు కైరం కొండ అశోక్ నేత,మున్సిపల్ అధ్యక్షులు శ్రీమతి కడారి కల్పన ఐలయ్య యాదవ్,అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గారు, గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ రమణ గోని శంకరయ్య గారు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, బత్తుల జంగయ్య గౌడ్, పోలోజు శ్రీధర్ బాబు, రికల సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సహకారంతో ట్రాన్స్ ఫార్మర్ మంజూరు

చౌటుప్పల్, విశాలభారతి:

పట్టణ కేంద్రంలోని 14వ వార్డులోని శ్రీ కంఠమహేశ్వర కాలనీలోని స్థానికులులో వోల్టేజీ కరెంటు సమస్యతో ఇబ్బంది పడుతున్న సందర్భంలో ఆ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ సందగల్ల విజయ సతీష్ గౌడ్ మునుగోడు శాసనసభ్యులు కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆ వార్డులోని కాలనీకి వెంటనే ట్రాన్స్ఫార్మర్ మంజూరు చేయించడం జరిగినది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కి, ఆ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ సందగళ్ల విజయ సతీష్ గౌడ్ కి ఆ వార్డు కాలనీవాసులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు బొల్లపల్లి వెంకటేష్ గౌడ్,ఆడేపు బిక్షపతి, తుమ్మల నాగరాజు రెడ్డి, సారయ్య, శ్రీరామ యువసేన సభ్యులు పాల్గొన్నారు.



## కరాటే పోటీల్లో సత్తాచాటిన శ్రీ చైతన్య విద్యార్థులు

రామగుండం, విశాలభారతి:

పారిశ్రామిక ప్రాంతములోని ఆర్ఎఫ్ సిఎల్ టౌన్షిప్ శ్రీ చైతన్య సిబియస్ఇ పాఠశాలలోని విద్యార్థులు ఇటీవల హైదరాబాద్ లో "న్యూ డ్రాగన్ ఫైటర్స్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ ఆధర్వంలో నిర్వహించిన అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీలలో పాల్గొని ఏడుగురు విద్యార్థులు విజయం సాధించారు. ఇందులో ఎమ్. కుశాల్, బి.సంహిత బంగారు పతకాలు, జి.రినిత్, ఎమ్.జయదేవ్, డి. మేఘాన్ష్ వెండి పతకాలు సాధించగా, పి.వి ఖ్యాత్ సాయి, ఎన్.సుహాన్ష్ కాంస్య పతకాలు సాధించారు. పోటీలలో అద్భుతమైన ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ రవి భవిష్యత్ లో మరిన్ని అద్భుత విజయాలు సాధించాలని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని అభినందనలు తెలిపారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
బుధవారం,
12.02.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



# నిరుపయోగంగా చేతి పంపు



**మణుగూరు, విశాలభారతి:**
ప్రజలు దాహార్తి తీర్చేందుకు ప్రభుత్వాలు గ్రామీణ ప్రాంతాల్లో నీటి లభ్యత ఉన్న ప్రాంతాల్లో చేతిపంపులు ఏర్పాటు చేశాయి వీటి ద్వారా ప్రజలకు కొంతవరకు నీటి సమస్య తీరుతోంది. ఇక్కడ ఈ చిత్రంలో కనిపిస్తున్న చేతిపంపు మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని కమలాపురం గ్రామంలో ఉంది. గతంలో ఎంతోమంది దాహార్తి వారి అవసరాలను ఈ చేతి పంపు తీర్చింది. నేడు ఈ పంపు నిరుపయోగంగా మారి పశువులను కట్టి చేయడానికి ఉపయోగపడుతోంది. గత ఆరు నెలలుగా మరమ్మత్తులు లేకపోవడంతో నిరుపయోగంగా ఉన్నది. అధికారులు ఈ ఊరికి వస్తూ పోతూనే ఉంటారు కానీ కమలాపురం ప్రధాన రహదారి పక్కనే ఉన్న ఈ చేతి పంపును మరిచారు. మున్సిపాలిటీ అధికారులకు గతంలో గ్రామస్తులు ఎన్నిసార్లు అర్జీలు పెట్టుకున్న అవి పేపర్లకు పరిమితం అయ్యాయి తప్ప ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. నీటి సమస్య పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకుంటోంది. వేసవిలో ఎక్కడ నీటి ఎద్దడి తలెత్తకుండా జిల్లా యంత్రాంగం కట్టుదిట్టంగా ఏర్పాట్లు చేస్తోంది. కానీ ఎక్కడో ఒకచోట వేసవిలో నీటి సమస్య ఉండే అవకాశం ఉంటుంది. కొన్ని సంవత్సరాలుగా నీరు పుష్కలంగా లభిస్తుండగా ఇంటింటికి తాగునీటిని సరపరా చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది దాంతో చేతపంపులు వినియోగం చాలా వరకు తగ్గిపోయింది, కానీ ప్రస్తుతం వేసవి కాలం సమీపిస్తుండడంతో నీరు రాని సమయంలో వీటిని వినియోగించుకుంటే కొంతవరకు సమస్య తీరే అవకాశం ఉంటుందని ప్రజలు భావిస్తున్నారు.

## ఈవీఎంలపై సు ప్రీంకోర్టు సంచలన ఆదేశాలు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** ఈవీఎంలపై ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈవీఎంల డేటా ఎట్టి పరిస్థితుల్లో తొలగించవద్దని పేర్కొంది. డేటాను తప్పకుండా భద్రపర్చాలని ఈసీని సుప్రీంకోర్టు ఆదేశించింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం మంగళవారం ఈ కీలక ఆదేశాలను జారీ చేసింది. అంతేకాదు.. ఎన్నికల తర్వాత ఈవీఎంల నుంచి డేటాను తొలగించడానికి ఎలాంటి ప్రక్రియను అనుసరిస్తారో వెల్లడిస్తూ.. 15 రోజుల్లోగా నివేదికను సమర్పించాలని ఈసీని ఆదేశించింది. మరోవైపు ఈవీఎంవీవీప్యాట్ క్రాస్ వెరిఫికేషన్ వ్యవహారంపై దాఖలైన పిటిషన్లను గతంలో సుప్రీంకోర్టు తిరస్కరించిన సంగతి తెలిసిందే.

# పోచమ్మ ఆలయానికి కొత్త శోభ

- దాతల సహకారంతో పునర్నిర్మాణం
- ఆలయంలో పురాతన విగ్రహాలు
- కోరిన కోరికలు తీర్చే చాముండి దేవత





**భీమదేవరపల్లి,విశాలభారతి:**
ముల్కనూరు పోచమ్మ దేవాలయానికి కొత్త శోభ సంతరించుకోనుంది. దాతల సహాయంతో ఆలయాన్ని పునర్నిర్మాణం చేపట్టనున్నారు. గ్రామంలోని రోడ్డు ఎత్తు పెరగడంతో అమ్మవారి ఆలయం కిందికైంది. దీంతో వర్షం పడితే చెత్త చెదారం ఆలయం చుట్టూ కూరుకుపోయేది. గర్భగుడి ప్రధాన ద్వారం చిన్నది కావడంతో దర్శనం కోసం వెళ్లిన భక్తులు ఇబ్బందులు పడేవారు. గ్రామంలోని పెద్దలు, సబ్బండ కులాలు ఏకమై ఆలయాన్ని పునరుద్దరించాలని కంకణం కట్టుకున్నారు. ఇందులో భాగంగా ఇప్పి వలనే ఆలయ పునర్నిర్మాణానికి భూమి పూజ చేశారు. గ్రామంలోని చాముండి (పోచమ్మ) అమ్మవారిని దర్శించుకుంటే కోరిన కోర్కెలు తీరుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం.

**పోచమ్మ దేవత ప్రాశస్త్యం:**
వందల ఏళ్ల క్రితం కొంతమంది గ్రామస్తులు సాయంత్రం పూట తాటి కల్లు తాగేందుకు కొత్తపల్లి వైపుకు వెళ్లారు. అక్కడి కల్లు సేవించిన వారికి మత్తు ఎక్కువైంది. చీకటి సమీపించడంతో నడుస్తూ వెళ్తుండగా రోడ్డు పక్కన విగ్రహాలు కనిపించాయి. మత్తు ఎక్కువైన వారిలో ఒకరు విగ్రహాన్ని నెత్తిన పెట్టుకొని గ్రామానికి తీసుకువచ్చి అక్కడే పడుకున్నాడు. మరుసటి రోజు వేకువజామునే గ్రామస్తులంతా అతని చుట్టూ గుమిగూడారు. గ్రామానికి చెందిన బ్రాహ్మణ దొర ఇది పోచమ్మ దేవత విగ్రహం అని, ఆలయం నిర్మించాలని చెప్పడంతో ఊరంతా కలిసి ఆలయం నిర్మించి పండుగ జరుపుకున్నట్లు చెబుతారు. అప్పటినుండి ప్రతి ఏటా పోచమ్మ బోనాలు జరుగుతున్నాయి ప్రతీతి.

**పురాతన విగ్రహాలు:**
ర్భగుడిలో పోచమ్మ దేవత విగ్రహంతో పాటు నాగశిల, వీరగల్లు, శిరస్సు లేని జైన తీర్థాంకరుడు విగ్రహాలు ఉన్నాయి. ఆలయం ఎదుట పాదాలు కనిపిస్తాయి. ఇక్కడ అతి పెద్ద జైన విగ్రహం ఉండగా పురావస్తు శాఖ అధికారులు కరీంనగర్ మ్యూజియానికి తరలించారు. అత్యంత ప్రాశస్త్యం కలిగిన పోచమ్మ దేవాలయం పునర్నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఆలయ నిర్మాణ నిర్వాహకులు కోరుతున్నారు.



# తాళ్ళపెల్లి ఉదయ్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఝాన్సీ రెడ్డి

**దేవరుప్పల, విశాలభారతి:**
సింగరాజుపల్లి గ్రామంలో కొద్దిరోజులు క్రితం జరిగిన యాక్సిడెంట్ లో తాళ్ల పెల్లి ఉదయ్ మరణించగా ఈ రోజు వారి ఇంటికి వెళ్ళి వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఝాన్సీ రెడ్డి, వారి వెంట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొండ.పెద్ద మల్లారెడ్డి,నల్ల యాదగిరి, చిన్న మల్లారెడ్డి, జాటోత్ చంద్రయ్య, అటికం నరసయ్య, ఎల్లయ్య, తాళ్లపెల్లి వేణు, కత్తుల సంపత్ రెడ్డి, కొండ శ్రీనివాస్ రెడ్డి, జోగు మల్లయ్య, నరసయ్య, మేడ యశోబు, మండల నాయకులు మండల యూత్ అధ్యక్షులు పులిగిల్ల వెంకన్న, మహమ్మద్ జాకీర్, యూత్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎంపీడీవోగా పదోన్నతి పొందిన కిన్నెర యాకయ్య

- మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బొబ్బ సోమిరెడ్డి



**నర్సింహులపేట, విశాలభారతి:**
మండల ఎంపీఓ, ఇంచార్జ్ ఎంపీడీవోగా పనిచేసిన కిన్నెర యాకయ్య ఎంపీడీవోగా ఆదివారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఉమ్మడి నర్సింహులపేట మండలంలో 12 సంవత్సరాలుగా పలు గ్రామపంచాయతీలకూ కార్యదర్శిగా 2019 నుండి ఎంపీఓగా పెద్దవంగర, చిన్నగూడూరు, నర్సింహులపేటలో సమర్థవంతంగా సేవలు అందించి. అధికారి మండల ఎంపీడీవోగా పదోన్నతి పొందాడంతో ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బ సోమిరెడ్డి, గోపతండ గ్రామ మాజీ ఉప సర్పంచ్ రాజేందర్ నాయక్, బంగారియా, కలిశారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలి

**దేవరుప్పల, విశాలభారతి:**
స్థానిక సంస్థల ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ అన్ని స్థానాలను గెలిచి సత్తా చాటాలని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి పిలుపునిచ్చారు. దేవురుప్పల మండలం,రామరాజుపల్లి గ్రామంలో ముఖ్య కార్యకర్తలతో ముఖాముఖి నిర్వహించిన సమావేశంలో ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రజలను పట్టించుకోలేదని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోని పేద ప్రజలకు అన్ని విధాలుగా న్యాయం జరుగుతుందని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేస్తుందని,ప్రతి అర్హునికి ప్రభుత్వ పథకాలు అందుతాయని, బిఆర్ఎస్ నాయకులు ప్రజలను మోసం చేస్తూ తిరుగుతున్నారని,పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అన్ని విధాలుగా అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. రుణమాఫీ చేసిన ఘనత మన ప్రభుత్వానికి దక్కిందని,200 యూనిట్ల ఉచిత కరెంటు అందిస్తున్న ఘనత మన ప్రభుత్వానికి దక్కిందని, ప్రతిపక్షాలు కాంగ్రెస్ ప్రభుత్వంపై దుష్ప్రచారాలు చేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ ,యూత్,మహిళ నాయకులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ గ్రామాలలోని బెల్ట్ షాపుల నిర్మూలించాలి

- ఎక్సైజ్ ఇన్స్పెక్టర్కి వినతి పత్రం అందజేత
- జాతీయ ఆదివాసీ సంరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఇర్ప రవికుమార్ దొర



**మణుగూరు, విశాలభారతి:**
ఏజెన్సీ గ్రామాలలోని బెల్ట్ షాపులను నిర్మూలించాలని జాతీయ ఆదివాసీ సంరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఇర్ప రవికుమార్ దొర డిమాండ్ చేశారు. మంగళవారం నాడు ఆయన మణుగూరు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కి వినతి పత్రం అందజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని వివిధ ఏజెన్సీ గ్రామాలలో ఎటువంటి అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా మద్యం బెల్ట్ షాపులు యదేచ్ఛగా, ఇష్టానుసారంగా నిర్వహిస్తున్నారని అన్నారు. దానివల్ల పేద ఆదివాసి ప్రజలు, బడుగు బలహీన వర్గాల వారు మద్యానికి బానిస అయ్యి కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా కుదేలు అవుతున్నాయి అని, నిబంధనలకు విరుద్ధంగా మైనర్లకు కూడా మద్యం విక్రయిస్తున్నారని తెలిపారు. తద్వారా యువత సత్ప్రవర్తన కోల్పోయి విచక్షణ రహితంగా వ్యవహరిస్తున్నారు. మణుగూరులోని ప్రభుత్వం వారు టెండర్ల షాపులు కేటాయించారు. వారు ఎం. అర్. పి ధరలకు మాత్రమే మద్యం విక్రయించాలి,కానీ ఎం. అర్. పి ధర కంటే అదనంగా 20 రూపాయలు, బెల్టు షాపులు వారికి విక్రయిస్తున్నారని అన్నారు. వారు లాభార్జన ధ్యేయంగా 50 రూపాయలు అదనంగా ఎం. అర్. పి రేట్ల మీద గ్రామాలలో విక్రయిస్తున్నారు. విచ్చలవిడి మద్యం అమ్మకాలు జోరు ని నియంత్రించి టెండర్ షాపులు వద్దే కేవలం ఎం. అర్. పి ధరలకు మాత్రమే మద్యం విక్రయాలు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.



# జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నక్క రమాదేవి

**నేరేడుచర్ల, విశాలభారతి:**
సూర్యాపేట జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నేరేడుచర్ల మండల కేంద్రానికి చెందిన నక్క రమాదేవి నీ నియమిస్తూ, సూర్యాపేట జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తిరుమల, ప్రగడ అనురాధ మంగళవారం సూర్యాపేటలో నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నక్క రమాదేవి విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో పాటు, ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలు పేద మహిళలకు అందేలా కృషి చేస్తానన్నారు. తన నియామకానికి కృషిచేసిన రాష్ట్ర భారీ నీటి పారుదల పౌరసరఫరాల శాఖ మాత్యులు కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి కి, కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతికి, నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొనతం చిన్న వెంకటరెడ్డి,పట్టణ అధ్యక్షులు నూకల సందీప్ రెడ్డి,మార్కెట్ చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మి, వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్,మాజీ వైస్ చైర్మన్ అలకసరిత, కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ నాయకులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

# ఆర్టీసీ బాదుడు 14 కిమీ దూరానికి 40 రూపాయల టికెట్

- బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అరిబండి సురేష్ బాబు




**నేరేడుచర్ల, విశాలభారతి:**
రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా నేరేడుచర్ల, మిర్యాలగూడ మధ్యన కేవలం 14 కిలో మీటర్ల దూరం ప్రయాణానికి పల్లె వెలుగు బస్సు టికెట్ 40 రూపాయలు వసూలు చేయడం అన్యాయమని నేరేడుచర్ల బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అరిబండి సురేష్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం పత్రిక ప్రకటన విడుదల చేసి మాట్లాడారు. నేరేడుచర్ల నుండి 40 కిలోమీటర్ల దూరం ఉన్న కోదాడకు 40 రూపాయల టికెట్ వసూలు చేస్తున్న అదే ఆర్టీసీ, నేరేడుచర్ల నుండి మిర్యాలగూడ కు కేవలం 14 కిలోమీటర్ల దూరం ఉన్నప్పటికీ అనాలోచిత నిర్ణయంతో 40 రూపాయలు టికెట్ వసూలు చేస్తూ, సాధారణ,మధ్యతరగతి ప్రజలను దోచుకుంటుందని అన్నారు. గతంలో మూసి పై వంతెన నిర్మించిన సమయాన టోల్గేట్ ఏర్పాటు చేసి పది రూపాయలు అదనంగా వసూలు చేశారని, దాని కాలపరిమితి అయిపోయినదని, నేడు రోడ్డు విస్తరణలో అదే ప్లేస్ లో మరో టోల్గేట్ ఏర్పాటు చేశారని, అప్పటి నుండి అదనంగా వసూలు చేస్తున్న ఆ పది రూపాయలే ఇప్పుడు వీరు తీసుకుంటే సరిపోయేది అని అన్నారు.మరో 10 రూపాయలు వడ్డించడంతో ప్రజలకు మోయలేని భారం ఏర్పడిందని, పాలకులు, అధికారులు పరిశీలించి పది రూపాయలు ధర తగ్గించాలని కోరారు.

# కాంగ్రెస్ పార్టీపై ఎవరైనా అడ్డగోలు కామెంట్స్ చేస్తే సహించేది లేదు

- యూత్ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో ఎమ్మెల్యే పాయం



**మణుగూరు, విశాలభారతి:**
సోషల్ మీడియాలో కాంగ్రెస్ పార్టీపై ఎవరైనా అడ్డగోలు కామెంట్స్ చేస్తే సహించేది లేదని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు మంగళవారం నాడు మణుగూరు హనుమాన్ ఫంక్షన్ హాల్ లో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు తరుణ్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన పినపాక నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్టం సాయి, గోగు గురుమూర్తి కొరకు మూడు నిమిషాలు మౌనం పాటించారు, అనంతరం ఆయన మాట్లాడారు యూత్ కాంగ్రెస్ లో అధ్యక్షులుగా ఉపాధ్యక్షులుగా అనేక పదవులను పొందిన యూత్ కాంగ్రెస్ నాయకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. యువతకు ఎటువంటి సమస్య వచ్చిన అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలని తెలియజేశారు. మీ మీ మండలాలలో ఒక మంచి నాయకులుగా గుర్తింపు తెచ్చుకోవాలని కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనాలని రానున్న స్థానిక ఎన్నికలలో యూత్ కాంగ్రెస్ పాత్ర కీలకంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియజేయాలని సోషల్ మీడియాలో ప్రభుత్వ పథకాలపై కాంగ్రెస్ పార్టీపై ఎవరైనా అడ్డగోలు కామెంట్స్ చేస్తే సహించేది లేదని తక్షణమే యువత స్పందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు శివాలయం గుడి చైర్మన్ కూచిపూడి బాబు , సామ శ్రీనివాస్ రెడ్డి , పోలమూరి రాజు, అశ్వాపురం మాజీ ఎంపీటీసీ కమాటం నరేష్, పోతిరెడ్డి శ్రీనివాస రెడ్డి,కోర్స ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
బుధవారం,
12.02.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com




# వెల్జాల్ శివాలయంలో మహా పడిపూజ

- శివ నామస్మరణతో మార్మోగిన వెల్ జాల్ గ్రామం

ఆమనగల్లు,విశాలభారతి :

తలకొండ పల్లి మండలం వెల్జాల్ గ్రామం లోని శివాలయం లో మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. తిరుమణి రజిని, రాఘవేందర్ గౌడ్ కుమార్తె సాన్విక పుట్టినరోజు సందర్భంగా కల్వకోలు యాదగిరి గురు స్వామి, చిత్తరంజన్ దాస్ గురు స్వామి. బ్రహ్మచారి గురుస్వాముల ఆధ్వర్యంలో మహా పడిపూజ శివనామస్మరణతో కన్నుల పండుగగా జరిగింది.మహా పడిపూజ లో సుమారు 500 మంది శివ స్వాములు హాజరయ్యారు.పూజ అనంతరం శివ స్వాములకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో శివ స్వాములు చంద్రయ్య స్వామి, పరంధాములు స్వామి, శివ స్వాములు, కుటుంబ సభ్యులు, రాఘవేందర్ గౌడ్ కుటుంబ సభ్యులు, తిరుమణి పాండేయ్య గౌడ్,ప్రకాష్ గౌడ్,రవి గౌడ్,శ్రీనివాస్ రెడ్డి,శేఖర్ రెడ్డి,మల్లేష్ గౌడ్,రాజు గుప్తా,సుదర్శన్ ముదిరాజ్,యుగేందర్,శ్రీనివాసులు,విజయ్ యాదవ్,మారుతి, రాము,అజయ్,శంకర్,శేఖర్, లక్ష్మణ్, పవన్ తదితరులు పాల్గొనన్నారు.




# రంగారాజన్ పై దాడిని ఖండిస్తూ నిరసన దీక్ష

సూర్యాపేట,విశాలభారతి

చిలుకూరు బాలాజీ దేవస్థానం ప్రధాన అర్చకులు శ్రీ ఎం వి రంగరాజన్ గారిపై జరిగిన దాడిని ఖండిస్తూ మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు తెలంగాణ అర్చక సమాఖ్య, దేవాలయాల ధార్మిక సంస్థల ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా అర్చక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు నల్లాన్ చక్రవర్తుల వేణు గోపాలాచార్యులు మాట్లాడుతూ,హిందూ ధర్మపరిరక్షకులైన అర్చకులపైన, సనాతన ధర్మం పైన జరుగుతున్న దాడిని యావత్ హిందూ సమాజం తీవ్రంగా ఖండిస్తున్నదని, సమాజమంతా బాగుండాలని కోరుకొని నిత్యము దైవ ఆరాధనలో ఉండే అర్చకుల పట్ల అమానుషంగా ప్రవర్తించిన వీర రాఘవరెడ్డిని కఠినంగా శిక్షించాలని కోరారు. మరోమారు ఏ అర్చకుడిపై కానీ ఆలయాలపై గాని దాడి జరగకుండా చూడాలని హెచ్చరిస్తూ తదనుగుణంగా ప్రభుత్వాలు అర్చకులకు ఆలయాలకు భద్రత కల్పించాలని హిందూ ఐక్యవేదిక నాయకులు కోరారు.ఈ నిరసన కార్యక్రమంలో వైష్ణవ సంఘం జిల్లా నాయకులు దరూరి రామానూజా చార్యులు, బ్రాహ్మణ సమాజం అధ్యక్షులు చకిలం రాజేశ్వర్ రావు, హిందూ ఐక్య వేదిక కన్వీనర్లు పర్వతం శ్రీధర్, నాగవెల్లి ప్రభాకర్, గట్ల సోమయ్య, అర్చక స్వాములు, వీరభద్ర శర్మ, రెంటాల సతీష్, భట్టారం వంశీ కృష్ణ, శ్రీధరాచార్యులు, సంకర్శణాచార్యులు శ్రీహరి ఆచార్యులు, సాగర శర్మ, మరింగంటి శ్రీనివాసాచార్యులు వికాస తరంగిణి, ఆండాళ్ గొష్టి మహిళా భక్తులు పాల్గొన్నారు.

# అర్చకులు సిఎస్ రంగరాజన్ పై దాడిని ఖండించిన పాస్టర్స్

- సూర్యాపేట జిల్లా పాస్టర్స్ పెలోషిప్ వర్కింగ్ ప్రెసిడెంట్ బిషప్ దుర్గం ప్రభాకర్

సూర్యాపేట,విశాలభారతి:



రంగారెడ్డి జిల్లా చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు సిఎస్ రంగరాజన్ పై మతం ముసుగులో కొందరు దుండగులు దాడి చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు సూర్యాపేట జిల్లా పాస్టర్స్ పెలోషిప్ వర్కింగ్ ప్రెసిడెంట్ బిషప్ దుర్గం ప్రభాకర్, సూర్యాపేట నియోజకవర్గ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు రెవరెండ్ డా.జలగం జేమ్స్ లు తెలిపారు.మంగళవారం సూర్యాపేట నియోజకవర్గ పరిధిలోని ఆత్మకూర్(ఎస్) మండల కేంద్రంలోని పాస్టర్ రెవరెండ్ తాడంకి కిరణ్ బాబు ఇమ్మానియెల్ ప్రార్ధన మందిరంలో జరిగిన సమావేశంలో వారు సంయుక్తంగా మాట్లాడారు.ఇటీవల కాలంలో కొందరు అర్చకులు,ఫాస్టర్స్ పై అనేక మతోన్మాద దాడులు చేస్తున్నారని,ఇది మన దేశ సంస్కృతి కాదన్నారు.మత గురువులు అంతే ఆధ్యాత్మిక బోధనలు అందించే వారని,దేశ క్షేమం,ప్రజల సంక్షేమం కోరుకునే వారు ఆయా మత గురువులన్నారు.రాజ్యాంగం కల్పించిన హక్కు ప్రకారం మతాలు అనేవి ఆయా వ్యక్తుల వ్యక్తిగత విషయం అయినప్పటికీ,సమాజంలో కొందరు మతోన్మాద ముసుగులో ఇతరులపై దాడి చేయడం అనేది సహించారాని నేరం అన్నారు.రామరాజ్యం అనే ర్యాడికల్ సంస్థకు అర్చకులు రంగరాజన్ వారి వారి సంస్థకు మద్దతు ఇవ్వడం లేదనే ఆక్రోషంతో దాడి చేయడం సరికాదన్నారు. వీరు యువతను తప్పుడు మార్గంలో నడిపిస్తూ సమాజాన్ని తప్పుద్రోవ పట్టిస్తూ దేశాన్ని భ్రష్టు పట్టిస్తున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి దాడులు హిందూ,ముస్లిం,క్రైస్తవ మతాలతో పాటు ఇతర మతాలకు చెందిన మత బోధకులపై,వ్యక్తులపై కొన్ని ఆంక్షల పేరుతో దాడులు చేస్తే తాము ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. సమాజంలో నివసించే వ్యక్తులుగా భారత పౌరులుగా తాము ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలుపుతూ అన్నీ మతాలవారు ముక్తా కంఠంతో దీనిని ఖండించాలని అన్నారు. రంగరాజన్ పై సుమారు 20 మంది దాడి చేసినట్లు ఇప్పటికే పోలీసులు గుర్తించారని, వారిని త్వరగా పట్టుకొని చట్ట పరంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ.మత సామరస్యాన్ని కాపాడటంలో తెలంగాణ రాష్ట్రం ముందు ఉందని,దాన్ని భ్రష్టు పట్టించే ఎంతటి వారి పైనైనా ఉపేక్షించేది లేకుండా ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని కోరారు.ఈ సమావేశంలో ఫాస్టర్స్ పెలోషిప్ గౌరవ సలహాదారులు బొక్క ఏలియా రాజు,పెన్ పహాడ్ మండల అధ్యక్షులు రెవ.జాన్ ప్రకాష్,రెవ. పివి బోయాజ్, రెవ.బానోత్ సుధాకర్,పాస్టర్స్ బొప్పాని అన్వేష్,పుల్లూరు మహేందర్,మల్లేపల్లి ప్రకాష్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

## డీప్ ఫ్రీజర్ అందజేసిన గొడిశాల కిరణ్ గౌడ్

దేవరుప్పల, విశాలభారతి:

మండలంలోని పెద్దమడూర్ గ్రామానికి చెందిన కీర్తిశేషులు గొడిశాల కొండయ్య గౌడ్ జ్ఞాపకార్థం తన కుమారుడు గొడిశాల కిరణ్ గౌడ్ గ్రామానికి 70 వేల రూపాయిల విలువ చేసే డీప్ ఫ్రీజర్ ను గ్రామ పంచాయితీకి అందజేశారు. గ్రామ పెద్దలు యువజన నాయకులు గ్రామస్తులు గొడిశాల కిరణ్ గౌడ్ గ్రామంలో చేస్తున్న సేవలను కొనియాడార్ గ్రామ ప్రజలందరూ ప్రత్యేక ధన్యవాదాలు అభినందనలు తెలిపారు.







# విద్యార్థులు పరీక్షలంటే భయం వీడి.ప్రణాళికతో చదవాలి

- ఐకృత ఫౌండేషన్, ఆమనగల్ ట్రస్మా ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థుల ప్రేరణ సదస్సు
- నియోజవర్గ వ్యాప్తంగా పాల్గొన్న 20కి పైగా పాఠశాలలు

ఆమనగల్లు,విశాలభారతి :

విద్యార్థులు పరీక్షలంటే భయం.. ఒత్తిడికి గురికాకుండా ఇష్టంతో చదవాలని టాస్క్ సిఓఓ, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సూచించారు. మంగళవారం ఐక్యత ఫౌండేషన్, ఆమనగల్ ట్రస్మా ఆధ్వర్యంలో ఆమనగల్ పట్టణ కేంద్రంలోని శ్రీ లక్ష్మి ఫంక్షన్ హాల్లో పదవ తరగతి విద్యార్థుల ప్రేరణ సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ మహేందర్ పాల్గొన్నారు.నియోజవర్గ వ్యాప్తంగా 20 కి పైగా స్కూల్స్ నుండి 1200 మంది వరకు విద్యార్థులు పాల్గొన్నారు.1200 మంది విద్యార్థులందరికీ ఐక్యత ఫౌండేషన్ ద్వారా ఎగ్జామ్స్ కిట్ (ప్యాడ్స్ & పెన్స్) పంపిణీ చేశారు.ఈ సంధర్బంగా సుంకిరెడ్డి రాఘవేందర్ మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యం కోసం కష్టపడి చదవాలని, ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించిన తర్వాత ఏ రంగంలోకి వెళ్లాలన్న స్పష్టత విద్యార్థులకు ఉండాలని చెప్పారు. ఏ కోర్సు చదవాలో నిర్ణయం తీసుకుని ఆ అంశానికి సంబంధించిన జ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని, అందుకు ప్రణాళికాబద్ధంగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు.జీవితంలో ఏది సాధించాలన్నా చదువు తప్పనిసరని, సందేహాలు తొలగించడానికి ప్రేరణ తరగతులు బాగా ఉపయోగపడుతాయన్నారు. ఇంత చక్కటి కార్యక్రమం ఏర్పాటు చేసి ఐక్యత ఫౌండేషన్ భాగస్వామ్యం చేసినందుకు ఉపాధ్యాయుల బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి సహకరించి విజయవంతం చేసిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ట్రాస్మా తరుపునుండి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లుఎం.ఇ.ఓ.పాండు ,తలకొండపల్లి ఎం.ఇ.ఓ చాంప్ల నాయక్,ట్రస్మా స్టేట్ అడ్వైజర్స్ వెంకటయ్య,చుక్క అల్లాజి గౌడ్,నిరంజన్, ఆమనగల్లు ట్రస్మా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ శివలింగం,ప్రధాన కార్యదర్శి శ్రీరాములు, ట్రెసరర్ రమేష్, ట్రస్మా సభ్యులు మహమూద్,సుదీర్ రెడ్డి,శేఖర్,వెంకటేష్,తిరుమలేశ్,ఆంజనేయులు ,శ్రీనివాస్,అశోక్ రెడ్డి,సువర్ణ,గోవర్ధన్ రెడ్డి, జంగయ్య, చంటి, మల్లేష్,బిజ్జు,రమేష్,లతో పాటు,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు నరేంద్ర గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, చంద్రశేఖర్,అభినవ్ రెడ్డి,రాజశేఖర్,కొండల్ రెడ్డి,కృష్ణ యాదవ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.










# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- సురక్షితమైన ఇంటర్నెట్ దినోత్సవం సందర్బంగా పోస్టర్ ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట,విశాలభారతి:

సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్ నందు సురక్షితమైన ఇంటర్నెట్ దినోత్సవం సందర్బంగా పోస్టర్ ని జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆవిష్కరించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సెఫర్ ఇంటర్ నెట్ డే అనేది ఆన్ లైన్ భద్రత, డిజిటల్ సంరక్షణ ప్రాధాన్యతను ప్రజలకి అవగాహన కల్పించటానికి చేపడుతున్న కార్యక్రమం అని అన్నారు.ఆధార్, పాన్ లేదా బ్యాంక్ వివరాలకు సంబందించిన ఓటి పి ని ఎవరైనా ఫోన్ లో అడిగితె చెప్పవద్దని, డబ్బులు చెల్లించ్చేటప్పుడు క్యూఆర్ కోడ్ ద్వారా స్కాన్ చేసి చెల్లించాలని, ఆన్ లైన్ లో ఎవరికి వ్యక్తగత సమాచారం పంచుకోరాదని,తెలియని వారు ఏమైనా ఆన్ లైన్ లింక్ లు పంపితే వాటిని వెంటనే తొలగించాలని,ఆన్ లైన్ లో తక్కువ పెట్టుబడి పెడితే ఎక్కువ ఆదాయం వస్తదనే అఫర్లను నమ్మవద్దని ఈ సందర్బంగా సూచించారు. సైబర్ నేరాల వళ్ళ ఎవరికైనా సమస్య ఏర్పడితే వెంటనే టోల్ ఫ్రి నెంబర్ 1930 కి కాల్ చేసి పిర్యాదు చేయాలని తదుపరి అధికారులు సమస్యని పరిష్కరించటం జరుగుతుందని తెలిపారు. సైబర్ హైజీన్ అనేది వ్యక్తులు తమ ఫోన్, కంప్యూటర్ తదితర పరికరాలలో వ్యక్తిగత సమాచారాన్ని హ్యాకింగ్, మాల్వేర్ వంటి వాటి నుండి సంరక్షించుకోవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమం లో పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, సూపర్ టిడెంట్లు శ్రీనివాస రాజు , పద్మారావు, యల్ డి యం బాపూజీ, ఈ డి యం గఫార్,ఎన్ ఎల్ సి సిబ్బంది అర్షద్, లావణ్య, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# జాతర ఏర్పాట్లు పరిశీలన చేసిన మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాస్

సూర్యాపేట,విశాలభారతి :

తెలంగాణ రాష్టం లోనే 2వఅతిపెద్ద జాతరఆయిన శ్రీ.లింగ మంతుల స్వామి (పెద్దగట్టు) జాతర సందర్భంగా దురాజ్ పల్లి నందు గుట్ట క్రింద పురపాలక సంఘము, సూర్యాపేట ఆధ్వరంలో రూ.167.30 లక్షల వ్యయంతో వివిధ అభివృద్ధి పనులను చేయడం జరుగుతుందని మున్సిపల్ కమీషనర్ బోల్ల శ్రీనివాస్ అన్నారు. మంగళ వారం గుట్ట ప్రాంతంలో జరుగుచున్న జంగిల్ క్లియరెన్స్, బారికేడింగ్, లైటింగ్,బాత్రుమ్స్ రిపేర్లు,కోనేరు పెయింటింగ్ రిపేర్లు,తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాటు,రోడ్ల పై గుంతలు పూడ్చుట,ప్యాచ్ వర్క్స్ పనులను పరిశీలించి నాణ్యత తో పనులను చేసి త్వరిత గతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్ లనుఆదేశించారు. బాత్ రూమ్స్ వద్ద, నీటి సంపుల వొద్ద నీరు రోడ్ల మీదకు రాకుండా సంపులు ఎత్తు పెంచాలని, మురికి నీరు వెళ్ళుటకు పైపు లైన్లు వేయాలని ఇంజనీర్లను ఆదేశించారు. పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసి జాతరకు వొచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. గుట్ట చుట్టూ పారిశుధ్య నిర్వహణ చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇఇ యం.కిరణ్,డి.ఇ.సత్యారావు, సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్,ఏ.ఇ తిరుమలయ్య, రాజిరెడ్డి, జూనియర్ అస్సిటెంట్లు యండి.గౌసుద్దీన్, ఎస్.ఎస్.ఆర్.ప్రసాద్, ఇండ్ల మనోజ్ కుమార్,హెల్త్ అస్సిటెంట్ సురేష్,శివప్రసాద్ తదతరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
బుధవారం,
12.02.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com






# రైతుల గోడు వినేదెవరు ?

- ఫార్మాకు మాత్రం మా భూమిలివ్వం
- నాడు రైతుల పక్షాన వాగ్దానం చేసిన నాయకులే నేడు మాట తప్పారు
- డిసీపి ముందు గోడును వెళ్ళబోసుకున్న నాలుగు గ్రామాల రైతులు

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి :**
ముచ్చర్ల ఫార్మాసిటీ లో భూములు కోల్పోయిన మేడిపల్లి, నానక్ నగర్, కుర్మిద్ద , తాడిపర్తి గ్రామాల రైతులతో మహేశ్వరం డిసిపి సునీతా రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎసిపి రాజు పోలీస్ స్టేషన్ ఆవరణలో మంగళవారం సమావేశం నిర్వహించారు.ప్రభుత్వం 2500 ఎకరాల భూసేకరణకు రైతులకు నోటీసులు జారీ చేసిన నేపథ్యంలో రైతులు ఆందోళనకు పూనుకున్నారు. గత రెండు రోజుల క్రితం జిల్లా కలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడించారు. తమ భూముల జోలికి రావద్దని ప్రభుత్వానికి హెచ్చరించారు. రైతుల ఆందోళనకు కారణాలను ఒక్కొక్క రైతు నుంచి అభిప్రాయాలు సేకరించారు. ఈ సందర్భంగా పలువురు రైతుల తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం కందుకూరు, మహేశ్వరం, యాచారం మండలాల పరిధిలోని పలు గ్రామాల్లో 20వేల ఎకరాల భూములను ఫార్మా కోసం సేకరించిందని రైతులు డీసీపీ దృష్టికి తీసుకువచ్చారు. ఆ భూములకు మాకు ఎలాంటి సంబంధం లేదని.. గత ప్రభుత్వంలో ప్రతిపక్ష పాత్రలో ఉన్న నాయకులు తమ గ్రామాలను సందర్శించి సందర్భంగా ఫార్మకు వ్యతిరేకంగా నిలిచారని చెప్పారు. ఫార్మాకు తీసుకున్న 20వేల ఎకరాల మినహా సెంటు భూమి కూడా ప్రభుత్వానికి ఇవ్వొద్దని తమకు భరోసా ఇచ్చారని రైతులు డీసీపీ దృష్టికి తెచ్చారు. తాము అధికారం లోకి వస్తే ఫార్మాను రద్దు చేయడంతో పాటు ఆ భూముల్లో తిరిగి రైతులకు ఇస్తామని వాగ్దానం చేశారని చెప్పారు. అనుకున్నట్టే ప్రభుత్వ మారింది. నాడు రైతుల పక్షాన వాగ్దానం చేసిన నాయకులే అధికారంలో ఉన్నారు. అంతేకాకుండా తమకు నోటీసులు జారీ చేశారని గుర్తు చేశారు. భూముల సర్వేలు చేస్తున్నారని వివరించారు. తమ భూములను ఆన్లైన్ రికార్డుల నుంచి తొలగించారని ఆందోళన వెలిబుచ్చారు. రైతుబంధు రాకుండా చేశారన్నారు. భూముల క్రయవిక్రయాలు జరపకుండా.. మొటేషన్ కాకుండా బ్యాన్ చేశారని ఆందోళన వెలిబుచ్చారు. పంట రుణం కూడా రాకుండా చేశారని వివరించారు. తాము ఎలా బతకాలని ఆందోళన వ్యక్తం చేశారు. 2016 భూసేకరణ చట్టప్రకారం పరిహారం ఇస్తామంటుంది. ఆ సందర్భంగా ఫార్మా రైతులు వ్యతిరేకించారని తెలిపారు. 2013 భూసేకరణ చట్ట ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని పలువురు రైతులు డిమాండ్ చేశారు. 2500 ఎకరాలో 1200 ఎకరాలు టీఎస్ఐఐసీ పేరుతో ఉండగా.. మరో 1000 ఎకరాలు రైతుల పేరుతో ఉంది. ఈ భూములనే నిషేధిత జాబితాలో పెట్టారు. వీటిని నిషేధిత జాబితా నుండి తొలగించాలని వేడుకున్నారు. సమావేశంలో సీఐ లు , పోలీస్ సిబ్బంది ,రైతులు పాల్గొన్నారు..




# ఏఎస్సిఇ అంతర్జాతీయ సదస్సులో ప్రతిభ కనబరిచిన హైదరాబాద్ విద్యార్థి

**విశాలభారతి, కూకట్ పల్లి :**
మహీంద్రా యూనివర్శిటీ విద్యార్థి సుస్థిర స్మార్ట్ నగరాలపై అంతర్జాతీయ కాన్ఫరెన్స్‌లో ఉత్తమ పేపర్ ప్రజెంటేషన్ బహుమతిని గెలుచుకున్నాడు. సీఐఎస్ఎస్సీ 2025. అమెరికన్ సొసైటీ ఆఫ్ సివిల్ ఇంజనీర్స్ (ఏఎస్సీఇ) భాగస్వామ్యంతో సివిల్ ఇంజనీరింగ్ వ్యవస్థాపక కార్యక్రమానికి ప్రసిద్ధి చెందిన పంజాబ్ ఇంజనీరింగ్ కళాశాల (పీఇసీ), సస్టైనబుల్ స్మార్ట్ సిటీస్ (సీఐఎస్ఎస్ 2025 ) కోసం సవాళ్లు మరియు ఆవిష్కరణలపై వార్షిక అంతర్జాతీయ సదస్సును ఇటీవల నిర్వహించింది. ఫిబ్రవరి 79 వరకు చండీగఢ్‌లోని నోవాటెల్ హోటల్‌లో జరిగిన ఈ సదస్సులో స్థిరమైన పట్టణాభివృద్ధికి అత్యాధునిక పరిష్కారాలను చర్చించేందుకు ప్రపంచ నిపుణులు, పరిశోధకులు విధాన నిర్ణేతలు అందరూ ఒకచోట సమావేశమయ్యారు. మూడు రోజుల ఈవెంట్ లో విభిన్నమైన సాంకేతిక ప్రదర్శనలు పోస్టర్ సెషన్‌లు ఉన్నాయి. స్థిరమైన స్మార్ట్ సిటీలను నిర్మించడంలో కీలకమైన బహుముఖ సవాళ్ల ఆవిష్కరణలపై దృష్టి సారించింది. మరింత స్థితిస్థాపకంగా పర్యావరణ స్పృహతో కూడిన పట్టణ వాతావరణాలను సృష్టించడం కోసం పాల్గొనేవారు. సజీవ చర్చలు, అంతర్దృష్టులు మరియు ఉత్తమ అభ్యాసాలను పంచుకున్నారు. ప్రపంచ వ్యాప్తంగా 296 మంది విద్యార్థులు పాల్గొన్న అత్యంత పోటీతత్వంతో కూడిన విద్యార్థి పేపర్ ప్రెజెంటేషన్ పోటీ ఈ సదస్సులో ముఖ్యాంశం. రాహుల్ సోడాదసి, మహీంద్రా విశ్వవిద్యాలయం నుండి ఏం. టెక్ విద్యార్థి,ఐట్రాకర్‌ని ఉపయోగించి ద్విచక్రవాహనాలలో డ్రైవర్ డిస్ట్రక్షన్‌లను అర్థం చేసుకోవడం అనే తన తెలివైన పేపర్‌తో బెస్ట్ పేపర్ అవార్డును గెలుచుకున్నాడు. సోడాదసి రాహుల్ ప్రాజెక్ట్, సి. శామ్యూల్ పీటర్ (పరిశోధక పండితుడు) తో సహరచయిత అసోసియేట్ ప్రొఫెసర్ డా.సలాది ఎస్.వీ సుబ్బారావు మార్గనిర్దేశం చేశారు. ద్విచక్ర వాహన చోదకుల పరధ్యానం యొక్క క్లిష్టమైన సమస్యను ప్రస్తావిస్తుంది. ఐట్రాకింగ్ టెక్నాలజీని ఉపయోగించడం ద్వారా పరిశోధన ఈ పరధ్యానాలను బాగా అర్థం చేసుకోవడం తగ్గించడం చివరికి ద్విచక్ర వాహన ప్రయాణికులకు రహదారి భద్రతను మెరుగుపరచడం ప్రమాదాలను తగ్గించడం ద్వారా మరింత స్థిరమైన సమాజ వాతావరణానికి దోహదం చేయడమే లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. మహీంద్రా యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ డా. సలాది సుబ్బారావు రాహుల్, శామ్యూల్‌ల ఘనత పట్ల తన గర్వాన్ని వ్యక్తం చేశారు.ఈ అవార్డు మా విద్యార్థి యొక్క ప్రతిభ, అంకిత భావం మరియు వినూత్న స్ఫూర్తిని ప్రతిబింబిస్తుందని చెప్పాడు. మహీంద్రా విశ్వవిద్యాలయంలో సృజనాత్మకత మరియు సమస్య పరిష్కారాన్ని ప్రోత్సహించే వ్యవస్థాపక వాతావరణాన్ని పెంపొందించడానికి మేము అంకితభావంతో ఉన్నామని స్పష్టం చేశారు. ఈ గౌరవనీయమైన ప్రపంచ వేదికపై మా బృందాలు సాధించిన విజయం విద్యలో శ్రేష్ఠత మరియు ఆవిష్కరణల పట్ల మా అచంచలమైన నిబద్ధతను హైలైట్ చేస్తుంది. ఈ సదస్సు సోడాదసి రాహుల్ వంటి విద్యార్థులకు తమ పరిశోధనలను ప్రదర్శించడానికి మరియు స్థిరమైన పట్టణాభివృద్ధిపై ప్రపంచ సంభాషణకు సహకరించడానికి విలువైన వేదికను ఏర్పాటు చేయడం హర్షణీయం అన్నారు.

## లింగ వివక్షను రూపుమాపాలి

**భీమదేవరపల్లి,విశాలభారతి:**
బాలికా విద్యను ప్రోత్సహించడంతో పాటు లింగవివక్షను రూపుమాపేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న, బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమాన్ని మంగళవారం భీమదేవరపల్లి మండలం వంగర పీవీ రంగారావు బాలికల పాఠశాలలో వంగర ఆసుపత్రి వైద్య అధికారి డాక్టర్ రుబినా ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమం ద్వారా అవగాహనతో ఇప్పుడు వీరి శాతం మెరుగుపడిందని, లింగ వివక్ష తగ్గుతుందని తెలిపారు.దేశంలో లింగ వివక్షత మహిళ సాధికారత అందోళనలను పరిష్కారించడానికి ఈ పథకం ఉద్దేశించబడిందని, లింగ పక్షవాతానికి వ్యతిరేకంగా పౌరులకు అవగాహన కల్పించడం బాలికల సంక్షేమ సేవల సామర్థ్యాన్ని మెరుగుపరచడం దీని లక్ష్యం అని అన్నారు.

# మాల సామాజిక వర్గానికి జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించాలి

- ప్రభుత్వం విధానం బాగలేదు
- మాల యూత్ ఫెడరేషన్ చైర్మన్ మందాల భాస్కర్



**విశాలభారతి,ఓయూ:**
మలలకు జరుగుతున్న అన్యాయాన్ని ఇక విద్యార్థులు ,యువత ప్రశ్నించాలని అంసా విద్యార్థులు కోరారు. మంగళవారం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ప్రాంగణంలో తెలంగాణ మాల విద్యార్థి జేఏసీ, ఆల్ మాలా స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మాల యూత్ ఫెడరేషన్ చైర్మన్ మందాల భాస్కర్ మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏక సభ్య కమిషన్ షమీమ్ అక్తర్ కమిషన్ ,జాయింట్ హౌస్ కమిటీ ఏర్పాటు చేయకుండా, పబ్లిక్ డొమైన్ లో పెట్టకుండా , ప్రజలకు తెలియపరచకుండా చేసిన విధానాన్ని వ్యతిరేకిస్తా ఉన్నాం. నివేదిక సమర్పణలో మాల సామాజిక వర్గానికి సంబంధించిన డాక్టర్ మల్లురవి లేకుండానే , వైద్య శాఖ మంత్రి దామోదర్ ఆధ్వర్యంలో జరిగిందని భావిస్తున్నాం. గతంలో చంద్రబాబు 1997లో వర్గీకరణ చేసినప్పుడు, 1981 జనాభా లెక్కలు ప్రకారం వర్గీకరణ చేస్తే సుప్రీంకోర్టు ఆ వర్గీకరణను కొట్టివేసింది 2004లో, ఇప్పుడు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం రెండూ 2011 జనాభా లెక్కల ప్రకారం చేసిన ఈ వర్గీకరణ కొట్టుడు పోతుందని తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. మందకృష్ణ మాదిగ మాకు 2 పర్సెంట్ తగ్గిందని, మాల అనుబంధ కులంలో అవకాశాలు మాలలు దోచుకుంటారని, నేతకాని ల మీద మొసలి కన్నీరు కారుస్తున్నాడు, నీవేమైనా? ఎస్సీ ఉపకులాల న్యాయమైన వాటా గురించి ఏమైనా నీవు రిప్రెంటేషన్ ఇచ్చావా? నీవు మాలల మీద విషం చిమ్ముతున్న తీరు యావత్ సమాజం చూస్తుందని గుర్తు చేస్తా ఉన్న. నీకు 1% కావాలి అంటే మీ అన్న నరేంద్ర మోడీ కలిసి 2021 లో జరగాల్సిన జనాభా లెక్కలు ఎందుకు చెయ్యలేదని ప్రశ్నించారు. మాల సామాజిక వర్గానికి సంబంధించిన మేధావులారా, ఉద్యోగస్తులారా, ప్రజలారా విద్యార్థులారా యువకులారా, మీ సామాజిక వర్గానికి జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించకపోతే భవిష్యత్తులో మీ రిజర్వేషన్లు తీసేసేటువంటి పరిస్థితి ఉంది కాబట్టి, మీరు ప్రజా ఉద్యమంలోకి రావలసినటువంటి అవసరము ఎంతో ఉంది మన మాల విద్యార్థి యువకుల భవిష్యత్తు కోసం మాల సామాజిక వర్గానికి రావాల్సిన న్యాయమైన వాటా కోసం మాట్లాడాల్సినటువంటి అవసరం ఉంది రేపటినుండి మీ స్థానిక ఎమ్మెల్యేకి షమీము క్తల్ రిపోర్ట్ లో ఉన్న లోపాలను చెబుతూ, మాల సామాజిక వర్గం కి జరిగినటువంటి అన్యాయాన్ని గుర్తు చేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం పునరలోచిన చేసి కుల గణన జరిగిన తర్వాతనే వర్గీకరణ చేయాలని గుర్తు చేస్తా ఉన్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి మాల సామాజిక వర్గం క్రియాశీలకమైన పాత్ర పోషించింది. కానీ మాల సామాజిక వర్గానికి చర్చలు జరపకుండా, ముఖ్యమంత్రి చేస్తున్నటువంటి తాత్సార్యాన్ని యావత్ తెలంగాణ మాల సమాజం చూస్తుందని గుర్తు చేస్తా ఉన్నామని అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ మాల విద్యార్థి జేఏసీ మాదాసు రాహుల్, అంసా ఓయు అధ్యక్షుడు నామా సైదులు, ప్రొఫెసర్ సవీన్ సౌద, వెంకటేశ్వర్లు, ఉదయ్ కుమార్, భాను తేజ , సంతోష్, ప్రవీణ్, అరుణ్, కిషోర్, రేణు,రవి మాల విద్యార్థులు పాల్గొన్నారు.



# 'బాలాజీ ఆలయ అర్చకుడిపై దాడి హేయం'

- 'రామరాజ్యం ముసుగులో దారుణాలు'
- 'ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయాలి'
- 'నిందితులను కఠినంగా శిక్షించాలి''
- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

**తుర్కయంజాల్, విశాలభారతి:**
చిల్కూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడిపై రామరాజ్యం ముసుగులో దాడి చేయడాన్ని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ ఖండించారు. ఫాస్ట్ కోర్టు ఏర్పాటు చేసి మూడు నెలల్లో నిందితులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. మంగళవారం రోజున బాలాజీ ఆలయ అర్చకుడిని సీపీఎం నేతలు పరామర్శించారు. రౌడీ మూకల దాడిని ఖండిస్తున్నామని, అర్చకుడు రంగరాజన్‌కి తమ పార్టీ నుంచి మద్దతు ఉంటుందని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా జాన్‌వెస్లీ మాట్లాడుతూ తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన బాలాజీ టెంపుల్ అభివృద్ధి కోసం రంగరాజన్ ఎంతో కృషి చేశారని అన్నారు. అలాంటి వ్యక్తిపై మతోన్మాదులు దాడి చేయడం దారుణమని, ఈ ఘటన సభ్య సమాజం తలదించుకునేలా ఉందన్నారు. పూజారులపై దాడులు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, మతోన్మాదం పేరుతో దాడులు చేస్తున్న వారిపై ప్రభుత్వం ఉక్కు పాదం మోపాలని డిమాండ్ చేశారు. రంగరాజన్‌కు మద్దతు తెలిపినవారిలో సీపీఎం రాష్ట్ర నాయకులు డీజీనరసింహారావు, హిమబిందు, శ్రీరాంనాయక్, ఆశయ్య, కోట రమేష్, సీపీఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాడిగళ్ల భాస్కర్, సామేల్, జగదీశ్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ప్రకాష్ కారత్, నాయకులు అల్లి దేవేందర్, సీహెచ్ ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్, అరుణ్ కుమార్, తేజ, ప్రభుదాస్, రత్నం, శ్రీనివాస్, శేఖర్, శ్రీనివాస్ రెడ్డి, సంజీవ, సందీప్, అంజి, శ్రీశైలం, రాజేందర్ తదితరులు ఉన్నారు.



# శ్రీ భూనీళా సామెత శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవం

- బ్రహ్మోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే రంగారెడ్డి

**పెద్ద అంబర్పేట్, విశాలభారతి:**
పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో శ్రీ భూనీళా సామెత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి 14వ వార్షిక బ్రహ్మోత్సవంలో ముఖ్య అతిధిగా స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ భువనగిరి ఇంచార్జి క్యామ మల్లేష్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీ భూనీళా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయబ్రహ్మోత్సవాలు సందర్భంగా ఇక్కడ కి రావడం జరిగిందని తెలిపారు. ఈ బ్రహ్మోత్సవ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని స్వామి వారి ఆశీస్సులు, తీర్థ ప్రసాదన్న స్వీకరించడం జరిగిందని నిత్య అన్నదాన పోషకులు బద్దుల సురేఖ కృష్ణ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ ప్రజలు ముఖ్య అతిథులు రాజకీయ ప్రముఖులకు పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ మాజీ చైర్ పర్సన్ పందుగల జయ శ్రీరాజు, వైస్ ఛైర్పర్సన్ చామ సంపూర్ణ విజయ శేఖర్ రెడ్డి, పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్త పల్లి జైపాల్ రెడ్డి, అబ్దుల్లా పూర్ మెట్ మండల్ మాజీ యంపి పి బుర్ర రేఖ మహేందర్ గౌడ్, ఆలయ చైర్మన్ కొంద్ర ఎల్లమయ్య కురుమ, ఆలయ నిర్మాణ దాత బండారి రమేష్, గ్రామ మాజీ ఎంపిటిసి భీమగౌని భాస్కర్ గౌడ్, గ్రామ మాజీ సర్పంచ్ ముద్దం స్వరూప వీరస్వామి యాదవ్, ఆలయ ప్రధాన అర్చకులు గోవర్ధనం రఘునంధం చౌర్యులు, ఆలయ ధర్మకర్తలు భీమగౌని దేవేందర్ గౌడ్, సురుగూరి శ్రీకాంత్ రెడ్డి, బైరగోని లావణ్య కాశీనాథ్ గౌడ్, మబ్బు కృష్ణ, బద్దుల కృష్ణ యాదవ్, గాదె శ్రీనివాస్ గుప్తా, రంగ రౌతు శ్రీనివాస్, దుర్గం రాజు యాదవ్, పుల్లగొని అరుణ్ గౌడ్, అలువాల భారతి రమేష్, నాయిని ప్రణయ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్, పదవ తరగతి పరీక్షలు ముగిసిన తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

- తెలంగాణ ఎన్నికల కమిషనర్ కు సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో వినతి
- సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి



**ఆమనగల్లు,విశాలభారతి :**
తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటై పద్నాలుగు నెలలు గడుస్తున్న స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో ప్రభుత్వం కాలయాపన చేస్తూ, క్లిష్టమైన పరీక్షల సమయంలో ఎన్నికలు నిర్వహించడం విడ్డూరమని రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు గూడూరు లక్ష్మి నర్సింహ్మా రెడ్డి అన్నారు. మంగళవారం సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్ మరియు తాజా మాజీ సర్పంచులతో కలిసి హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘానికి పలు అంశాలపై విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు ఎన్నికల సంఘం సంయుక్త కార్యదర్శి జయసింహ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. విద్యార్థుల భవిష్యత్తుకు తొలి మెట్లైన పదవ తరగత,ఇంటర్ పరీక్షల సమయంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించవద్దని కోరారు. గ్రామీణ ప్రాంతాలలో ఎన్నికల నిర్వహణతో విద్యార్థులు విద్యాభ్యాసంపై ఏకాగ్రత కోల్పోతారని మరియు తీవ్ర ఒత్తిడికి లోనయ్యే అవకాశం ఉన్నందున పరీక్షలు ముగిసిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని అభ్యర్థించారు. అదేవిధంగా గడిచిన ఐదు సంవత్సరాలలో గ్రామపంచాయతీలలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసి , వాటి తాలూకు బిల్లులు అందక సర్పంచులు ఆర్థికంగా కుదేలైపోయారని అన్నారు. వెంటనే సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించి, ఎన్నికలు నిర్వహించాలని ఈసీని కోరుతూ వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సంఘం నేతలు మాట్లాడుతూ బిల్లులు చెల్లించకుండా రేవంత్ సర్కార్ సర్పంచులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని, ఎన్నికల ముందు సర్పంచులను ఆదుకుంటామని హామీ ఇచ్చిన రేవంత్ సర్కార్ ఎన్నికలయ్యాక మాట తప్పడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని, ఖచ్చితంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఎన్నికలలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించి, ఎస్సీ వర్గీకరణలో తగు న్యాయం చేసి ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం నేతలు బాలరాజ్ ముదిరాజ్,బొజ్జ రామేశ్వర్ రెడ్డి, ప్రకాశ్, పెద్దపల్లి రమేష్,చంద్ర శేఖర్, ప్రఫుల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రిన్సిపాల్‌గా డా.కె.కరుణ దేవి

- సైన్ టిపిక్ టెంపర్ పెంపొందించి మహిళ సాధికారత కు కృషి

**విశాలభారతి, ఓయూ:**



ఆంధ్ర మహిళ సభ ఆర్ట్స్ అండ్ సోషల్ సైన్సు కాలేజ్ ఫర్ ఉమెన్స్ 15వ,ప్రిన్సిపాల్ గా ఆంగ్ల భాష విభాగానికి చెందిన డా.కె. కరుణ దేవి నియమితులైనారు. 2000 సంవత్సరం లో ఆమె ఇక్కడ జాయిన్ అయిన ఆమె స్టూడెంట్స్ అడ్వైజర్ గా,ఎన్ ఎస్ ఎస్ కో ఆర్డినేటర్ గా , IQAC కోఆర్డినేటర్ గా, అకాడమీక్ కో ఆర్డినేటర్ గా, వివిధ కమిటీ లకు చైర్మన్ గా సభ్యురాలుగా సేవాలు అందజేశారు. దుర్గాబాయ్ దేశముఖ్ ఆశయం మేరకు ఉన్నత అధికారుల ఆదేశాలు పాటిస్తూ మహిళల సాధికారత కోసం కృషి చేస్తానని చెప్పారు. సమయ పాలన కు పెద్ద పీఠ వేస్తు విద్యార్థులు నిత్యం తరగతులకు హాజరు ఐయ్యేనా చొరవ తీసుకుంట అని, విద్యార్థుల్లో సైంటిపిక్ టెంపర్ పెంపొందిస్తా అని అని అన్నారు.పలువురు అధ్యాపకులు, ఉద్యోగులు డా.కరుణ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# సబ్ స్టేషన్ ఆపరేటర్ సస్పెండ్

**ఆర్మూర్, విశాలభారతి:**

నందిపేట్ సెక్షన్ లో అసిస్టెంట్ గ్రేడ్ 2 సబ్ స్టేషన్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న సి.హెచ్. గంగ సాగర్ ను సస్పెండ్ చేస్తూ నిజామాబాద్ డివిజనల్ ఇంజనీర్ ఎం శ్రీనివాస్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈనెల 10వ తేదీన మద్యం సేవించి విధులు నిర్లక్ష్యంగా నిర్వహించడంతో సస్పెండ్ చేశారు.




# సరూర్ నగర్ కమర్షియల్ కాంప్లెక్స్ సీజ్

- హెచ్ఎండిఏ స్వాధీనం.

**ఎల్బీనగర్ ,విశాలభారతి :**

సరూర్ నగర్ గ్రామ రెవెన్యూ పరిధిలోని హుడా కాంప్లెక్స్ పక్కన హైదరాబాద్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ అప్పట్లో సరూర్ నగర్ కమర్షియల్ కాంప్లెక్స్ పేరిట నిర్మాణం చేసారు. రాష్ట్ర హైకోర్టు తీర్పు నేపథ్యంలో అధికారులు భారీ పోలీసు బందోబస్తు మధ్య అందులో దుకాణములు నడుపుకుంటున్న వారిని ఖాళీ చేయించారు.కమర్షియల్ కాంప్లెక్స్ ను మంగళవారం నాడు హెచ్ఎండీఏ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.



**విషయం ఏమిటంటే....**

సరూర్ నగర్ గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 08 లో 0.36 గుంటల భూమి ప్రభుత్వ స్థలం. హైదరాబాద్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (హుడా ) ప్రస్తుతం హెచ్ఎండిఏ వారు 1981 లో సరూర్ నగర్ కమర్షియల్ కాంప్లెక్స్ పేరిట నిర్మాణం చేసింది. భవనాన్ని నిర్మించి రంగారెడ్డి జిల్లా కోర్టు భవనం సముదాయాలకు కేటాయించింది. కొన్నేళ్లు కోర్టు నడవగా కేసులు అధికంగా ఉండటం, పార్కింగ్ సౌకర్యం లేకపోవడం, ట్రాఫిక్ పెరగడం తదితర సమస్యలు ఉండడంతో ప్రభుత్వం ఎల్బీనగర్ సమీపంలో విశాలమైన భవన సముదాయాలను ఏర్పాటు చేసింది. తద్వారా 2008 లో కోర్టును ఎల్బీనగర్ కు తరలించారు. అప్పటి నుంచి ఖాళీగా ఉంది. అయితే కింద భాగంలో మాత్రం 32 దుకాణాలు ఉండగా లీజుకు తీసుకున్న వారు వాటిని డాక్యుమెంట్ రైటర్స్, అఫిడవిట్, అగ్రిమెంట్ చేసుకోవడానికి ఆక్రమించుకుని నేటి వరకు కొనసాగారు. వీరు ఇప్పటివరకు ప్రభుత్వానికి ఎలాంటి అద్దె చెల్లించలేదు. కొంతమంది ఆక్రమించుకున్న వారు ఇతరులకు రూ. 15 వేల చొప్పున అద్దెకు ఇచ్చుకుని లాభపడ్డారు. తద్వారా ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టారు. 2008 లో కోర్టు కార్యకలాపాలు పూర్తిగా ఎల్బీనగర్ కు తరలిపోగా ప్రభుత్వ భవనం స్థితిగతులు అంచనా వేయడానికి ఉస్మానియా యూనివర్సిటీ ఇంజనీర్ల బృందంను పంపింది. ఇంజినీర్ల బృందం పరిశీలన చేసి భవనం పునాదుల నుంచి బలహీనంగా ఉండటం వలన నాసిరకం కాంక్రిట్ నిర్మాణం దృష్ట్యా యథాతథంగా కొనసాగించడం సాధ్యం కాదని నివాసయోగ్యనికి అనుకూలంగా లేదని హెచ్ఎండీఏ కు నివేదిక ఇచ్చింది. ఈ మేరకు షాపుల నిర్వాహకులకు అధికారులు ఖాళీ చేయాలంటూ గతంలో నోటీసులిచ్చారు. అయిన కొంతమంది ఖాళీ చేయక నిరాకరించి హైకోర్టును ఆశ్రయించారు. కాగా వారికి హైకోర్టులో చుక్కెదురైంది. దీంతో సరూర్ నగర్ కమర్షియల్ కాంప్లెక్స్ ను పబ్లిక్ ప్రొవిజెన్స్ యాక్ట్ 197 ప్రకారం ఖాళీ చేయించేందుకు హెచ్ఎండిఏ ఉపక్రమించింది. అందులో భాగంగా వ్యాపారులు, ప్రజల ప్రాణాలు, ఆస్తుల భద్రత దృష్ట్యా మంగళవారం హెచ్ఎండిఏ ఎన్ ఫోర్స్ మెంట్ సెల్ డిఎస్పి జానకి రెడ్డి ఆధ్వర్యంలో ఖాళీ చేయించారు. త్వరలో ఈ పాత పురాతన భవనాన్ని కూల్చివేసి పోలీస్ శాఖకు సంబంధించి (డీసీపీ) డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఆఫీస్ ని నిర్మించే అవకాశాలు గతంలోనే ప్రభుత్వం ఆలోచన చేసినట్టు విశ్వనాయా సమాచారం.



శేరిలింగంపల్లిలో గ్రేటర్ కమిషనర్ ఇలంబర్తి పర్యటన.

# శేరిలింగంపల్లి ఐటీ జోన్ లో ట్రాఫిక్ సమస్యలకు చర్యలు

- ట్రాఫిక్ కూడళ్ళు సుందరీకరణ పనులు వేగవంతం చేయండి
- అండర్ పాస్ నిర్మాణానికి ఆస్తుల సేకరణకు ఆదేశాలు
- శేరిలింగంపల్లి జోన్ లో బల్దియా కమిషనర్ పర్యటన

**శేరిలింగంపల్లి-విశాల భారతి**

ఐటీ పరిశ్రమల అధికంగా ఉన్న శేరలింగంపల్లి జోన్ పరిధిలో రహదారుల విస్తరణ కూడళ్ల సుందరీకరణ మరింత సౌకర్యం కలిగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి ఆదేశించారు. మంగళవారం శేరిలింగంపల్లి జోన్ పరిధిలో బల్దియా బాస్ ఇలంబర్తి,హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, ట్రాఫిక్ సిపి జోయస్ డేవిడ్, ప్రాజెక్ట్స్ సిఇ భాస్కర్ రెడ్డి,లతో కలిసి వెస్ట్ జోన్ జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి సహా ప్రాజెక్టు విభాగంతో పాటు ఇతర విభాగాల అధికారులతో కలిసి పర్యటించారు.ఈ సందర్భంగా జోన్ పరిధిలోని ఐఐటి జంక్షన్ ,గచ్చిబౌలి జంక్షన్ ,రాడిసన్ జంక్షన్ ల వద్ద చేపట్టనున్న కూడళ్ల అభివృద్ధి సుందరీ కరణ పనులను కమిషనర్ పరిశీలించారు.ఐఐటి జంక్షన్ వద్ద హెచ్ సిటి పథకంలో భాగంగా కొత్తగా నిర్మించబోయే ఫ్లైఓవర్ నిర్మాణానికి సంబంధించిన ప్రణాళికలను ప్రాజెక్టు విభాగం అధికారులతో సమీక్షించారు.జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి కూడళ్ళ అభివృద్ధికి చేపడుతున్న చర్యలను కమిషనర్ కు వివరించారు.ఈ సందర్భంగా బల్దియా కమిషనర్ ఇలంబర్తి మాట్లాడుతూ.. కూడళ్ళ సుందరీకరణ పనులను వేగవంతం చేయాలని సూచించారు.పెరుగుతున్న ట్రాఫిక్కు అనుగుణంగా కూడళ్లను అభివృద్ధి పరిచి వాహనాలు సులువుగా ముందుకు సాగేలా పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వాహనదారులకు ఎటువంటి అసౌకర్యం కలగని రీతిలో పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కమిషనర్ స్పష్టం చేశారు.ఐఐటి జంక్షన్లో చేపట్టనున్న ఫ్లైఓవర్ ,అండర్ పాస్ నిర్మాణములకై ఆస్తుల సేకరణ ట్రాఫిక్ ఇతర అంశాలను ప్రాజెక్టు అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో పలు విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.



# పసుమాములలో పందుల స్వేర విహారం

- ఇళ్ల పరిసరాల్లో కోళ్లను పీక్కుతింటున్న పందులు
- చిన్నపిల్లలను సైతం తరుముతున్న పందులు బెంబేలెత్తుతున్న తల్లిదండ్రులు

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**

పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధిలోని పందులు కాలనీలోని ఇళ్ల పరిసరాలందు స్వేర విహారం చేస్తున్నాయి.పసుమాముల సాధన కాలనీ, శ్రీ నగర్ కాలనీల్లో ఇళ్లలో పెంచుకుంటున్న కోళ్లను, మూగజీవాలైన కుక్క పిల్లలను ఎత్తుకెళ్లి తింటుండడంతో కాలనీవాసులు బెంబేలెత్తుతున్నారు. విద్యార్థులను స్కూళ్ల నుండి ఇళ్లకు తీసుకొచ్చే క్రమంలో కొన్ని సందర్భాల్లో చిన్నపిల్లల మీదికి ఊరుకోస్తూ కింద పడేయడంతో కాలనీవాసులు భయభ్రాంతులకు లోనవుతున్నారు. వివిధ పనుల దృశ్య డోర్ దగ్గరేసి పక్కింటికి కిరాణా షాప్ కు వెళ్లి వచ్చే లోపు పందులు ఇళ్లల్లోకి జొరబడుతున్నాయని పలువురు వాపోతున్నారు. పందులు వివిధ కాలనీలోని రోడ్డుపై పారే డ్రైనేజీలో బొర్లుతూ ఇళ్ల పరిసర ప్రాంతాల్లో తిరుగుతున్న క్రమంలో గతంలో మునిసిపల్ సిబ్బంది దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని అయినా కూడా ఇళ్ళ మధ్యకు రాకుండా కట్టడి చేయడంలో పెద్ద అంబర్పేట్ మున్సిపల్ అధికారులు సిబ్బంది నిమ్మకు మీరెత్తినట్టుగా వ్యవహరిస్తుండడం తో చేసేదేమీ లేక కాలనీవాసులు విసిగిపోతున్నమన్నారు,పెంపుడు కోళ్లు కాకుండా ఫారం కోళ్ల ద్వారా వైరస్ విజృంభిస్తున్న క్రమంలో కొంతమంది చికెన్ సెంటర్ నిర్వాహకులు ఓపెన్ వెంచర్స్, మురికి నీరు,గుంపుగా ఉన్నటువంటి చెట్ల పొదలలో చికెన్ వ్యర్థాలను చనిపోయిన కోళ్లను పడేయడం జరుగుతుందన్నారు. పెద్ద అంబర్పేట్ మున్సిపల్ సిబ్బంది అధికారులు కల్పించుకుని కాలనీలో స్వేర విహారం చేస్తున్నటువంటి పందులను కట్టడి చేసి తక్షణమే వాటిపై చర్యలు తీసుకుని ఇంటి పరిసరాల్లో పెంచుకునే మూగజీవాలైన కోళ్లు, కుక్కలను, రక్షించేందుకు పెద్ద అంబర్పేట్ మున్సిపల్ అధికారులు సిబ్బంది చర్యలు తీసుకోవాలని కోరుచున్నారు.


# హై కోర్ట్ ఆదేశాలను అధికారులు లెక్క చేయడం లేదు

- బాలనగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అక్రమ నిర్మాణాలు
- అండగా నిలుస్తున్న కూకట్పల్లి జిహెచ్ఎంసి అధికారులు
- కార్పొరేటర్ కు అండగా కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు
- ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు
- చర్యలు తీసుకుంటామంటూ జోనల్ కమిషనర్ హామీ
- బ్లాక్ ఉపాధ్యక్షుడు యుగేందర్ రెడ్డి

**కూకట్ పల్లి,విశాలభారతి:**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శిస్తున్న బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి తాను చేసే తప్పులను సైతం చూసుకోవాలని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నేతల హితవు పలికారు. బాలానగర్ డివిజన్లోని వినాయక నగర్ లో కార్పొరేటర్ రవీందర్ రెడ్డి నిర్మించిన అక్రమ నిర్మాణాన్ని కూల్చివేయాలంటూ హైకోర్టు సెప్టెంబర్ లో ఆదేశాలు జారీ చేసిన క్షేత్రస్థాయిలో అధికారులు పట్టించుకోవడం లేదంటూ ప్రజావాణిలో కూకట్పల్లి బ్లాక్ ఉపాధ్యక్షుడు యుగేందర్ రెడ్డి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రతినిధి అయ్యుండి అక్రమ నిర్మాణాలను సహకరిస్తున్న కార్పొరేటర్ పైన చర్యలు తీసుకునేందుకు అధికారులు భయపడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కిందిస్థాయి కోర్టును సైతం కార్పొరేటర్ తప్పుదోవ పట్టించారని అన్నారు.జోనల్ కమిషనర్ కు ఫిర్యాదు చేయడంతో దానిపైన చర్యలు తీసుకుంటామని తెలిపినట్లు ఆయన వెల్లడించారు



ఉప కమిషనర్ మోహన్ రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న బక్కి వెంకటయ్య

# మదినగూడలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టండి

- ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

**శేరిలింగంపల్లి,విశాలభారతి:**

మదినగూడ గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య చందానగర్ సర్కిల్ 21డిప్యూటీ కమిషనర్ మోహన్ రెడ్డిని కలిసి మంగళవారం వినతి పత్రం అందజేశారు. మదినగూడ గ్రామంలో గాంధీ బొమ్మ నుండి పోచమ్మ ఆలయం వరకు రెండు లైన్ల రోడ్డు ను వెంటనే చేపట్టాలని కోరారు. అలాగే పోచమ్మ ఆలయం నుండి శ్రీకృష్ణ ఆలయం వరకు పోచమ్మ ఆలయం నుండి మల్లన్న స్వామి ఆలయం వరకు ఒక లైను రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. గత 15 ఏళ్ల నుండి జాప్యం జరుగుతూ వస్తుందని వివిధ కారణాలతో రోడ్డు నిర్మాణంలో జరిగిన జాప్యం కారణంగా స్థానిక ప్రజలు రాకపోకలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా ఒకే మార్గంలో వాహనాలు రాకపోకలు సాగించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కొన్నిచోట్ల పనులు జరుగుతున్న అసంపూర్తిగా ఉండటంతో ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయన్నారు.ఈ మార్గంలో నిత్యం ప్రయాణించే పాఠశాలల బస్సులు, ద్విచక్ర వాహనాలు,కార్లు ట్రాఫిక్ లో నిలిచి సమయం కాస్త వృధా అవుతుందని తెలిపారు.ఓకే మార్గం గుండా వెళుతున్న వాహనాలు రోడ్డు మధ్యలో ఎటువంటి ప్రమాద హెచ్చరికలు లేక ఎందరో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడ్డారని పేర్కొన్నారు. ఇప్పటికైనా రోడ్డు విస్తరణ పనులు చేపట్టి త్వరగా పూర్తి చేసి,సాఫీగా రాకపోకలు సాగించేలా ఏర్పాటు చేయాలని ఆయన మోహన్ రెడ్డికి వివరించారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నా

# విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు

- జిల్లా వైద్యాధికారి వెంకటరమణ

**సైదాపూర్ ,విశాలభారతి:**

సైదాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పనిచేస్తున్న సిబ్బంది విధుల నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని, చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్యాధికారి వెంకటరమణ హెచ్చరించారు. మంగళవారం సైదాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సైదాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంపై ఫిర్యాదులు వస్తున్నాయని, విధుల పట్ల నిర్లక్ష్యం వహించవద్దని హెచ్చరించారు. నార్మల్ డెలివరీలను పెంచే విధంగా చర్యలు చేపట్టాలని సిబ్బందిని సూచించారు. సూపర్వైజర్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సబ్ సెంటర్లను తనిఖీలు చేయాలని సూచించారు మాత సంరక్షణ, మలేరియా, వ్యాధి నిరోధక టీకాలు, హెచ్ఐవి, టీబి తదితర వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. గతంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న డాక్టర్ ను తొలగించి ఆయన స్థానంలో వెన్నంపల్లి సబ్ సెంటర్ వైద్యుడు కృష్ణారావును నియమించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం హెచ్ ఓ డాక్టర్ చందు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్యాం నాయక్, జిల్లా ఆరోగ్య బోధకులు పంజాల ప్రతాప్, పిహెచ్సి సిబ్బంది, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# రెండు లక్షల విలువైన డ్రగ్స్ సీజ్

- రూ.2 లక్షలు,41 గ్రాముల బ్రౌన్ షుగర్ మొబైల్ ఫోన్లు స్వాధీనం
- ఇద్దరి అరెస్ట్

**శేరిలింగంపల్లి-విశాల భారతి**

గచ్చిబౌలిలోని నానక్ రామ్ గుడాలో డ్రగ్స్ పట్టివేత కలకలం సృష్టించింది. సిటీలో బ్రౌన్ షుగర్ అమ్ముతున్న ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు శంషాబాద్ డిటిఎఫ్ పోలీసులు. ఎక్సైజ్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం..వెస్ట్ బెంగాల్ మల్ద జిల్లాకు నుంచి డ్రగ్స్ తీసుకొచ్చిన నిందితులు ఎస్.కె అలీమ్ ఉల్ (27)ఎస్.కె నాసీం ఉల్ (27) లు నగరంలో నానక్ రామ్ గూడ సుమధుర ఒలింపస్ లేబర్ కాలనీలో పనిచేస్తూ బెంగాల్ నుంచి తాము తెచ్చిన బ్రౌన్ షుగర్ ను ఇక్కడ రూ.5 వేలకు గ్రాము చొప్పున విక్రయించేందుకు సిద్ధమయ్యారు. దీంతో సమాచారం అందుకున్న శంషాబాద్ డీటీఎఫ్ పోలీసులు నానక్ రాంగూడ సుమధుర లేబర్ కాలనీలో ఉన్న రూమ్ నెంబర్ 13లో తనిఖీలు చేపట్టి వారి వద్ద నుంచి 41 గ్రాముల నిషేధిత బ్రౌన్ షుగర్ ను స్వాధీనం చేసుకున్నారు. రెండు మొబైల్ ఫోన్లు ఇతర వస్తువులను స్వాధీనం చేసుకుని తదుపరి విచారణ కోసం శేరిలింగంపల్లి ఎక్సైజ్ పోలీసులకు అప్పగించారు.



నిందితులను అదుపులోకి తీసుకున్న ఎక్సైజ్ పోలీసులు


విశాల భారతి
తెలుగు దిన పత్రిక



## పెద్ద ఆఫర్ మిస్

బాలీవుడ్ స్టార్ చుంకీ పాండే వారసురాలు అనన్య పాండే హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చి ఇప్పటికే పలు సినిమాల్లో నటించింది. బాలీవుడ్‌లో ఈ అమ్మడికి ఇప్పటి వరకు సాలిడ్ సక్సెస్ దక్కలేదు. టాలీవుడ్‌లో విజయ్ దేవరకొండతో కలిసి ఈమె పూరి జగన్నాథ్ దర్శకత్వంలో చేసిన 'లైగర్' సినిమా నిరాశ పరచింది. బాలీవుడ్‌లోనూ లైగర్‌తో మంచి గుర్తింపు వస్తుందని ఆశ పడ్డ అనన్య పాండేకు నిరాశ మిగిలింది. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో లైగర్ సినిమాలోతా ను ఇష్టం లేకుండానే చేశాను అంది. తన తండ్రి చుంకీ పాండే తనను కన్విన్స్ చేయడం వల్ల చేశాను అని, తాను ఆ సినిమా చేయకుండా ఉండాల్సిందని అనుకుంటాను అని అనన్య చెప్పకొచ్చింది.అనన్య పాండే ఒక పెద్ద సినిమా కోసం ఎదురు చూస్తుంది. స్టార్ దర్శకుడితో కలిసి వర్క్ చేయాలని ఆశగా ఎదురు చూస్తుంది. ఇలాంటి సమయంలో బాలీవుడ్ ప్రముఖ దర్శకుడు ఇంతియాజ్ అలీ దర్శకత్వంలో నటించే అవకాశం దక్కించుకుంది. కానీ అప్పటికే మరో సినిమాను కమిట్ కావడంతో అనన్య పాండే దర్శకుడు ఇంతియాజ్ అడిగిన డేట్లను ఇచ్చే పరిస్థితి లేదు. అనన్య పాండే డేట్లు సర్దుబాటు చేయలేక పోతున్న నేపథ్యంలో మరో హీరోయిన్‌తో సినిమాను చేసేందుకు గాను దర్శకుడు రెడీ అవుతున్నాడు. అతి త్వరలోనే సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించాలనే ఉద్దేశ్యంతో ఇంతియాజ్ మరో హీరోయిన్‌తో సంప్రదింపులు జరుపుతున్నాడు.లైగర్ సినిమా తర్వాత కాస్త గ్యాప్ తీసుకున్న అనన్య పాండే ఇటీవల వరుసగా సినిమాల్లో నటిస్తోంది. పాత్రలను గురించి పెద్దగా పట్టించుకోకుండా వచ్చిన ఆఫర్‌లను సద్వినియోగం చేసుకునే ఉద్దేశంతో సినిమాలు చేస్తుంది. ప్రస్తుతం ఈ అమ్మడు కార్తీక్ ఆర్యన్ తో కలిసి ఒక సినిమాలో నటిస్తోంది. ఆ సినిమా షూటింగ్ పూర్తి కావడానికి సమయం పడుతుంది. అప్పటి వరకు ఇంతియాజ్ తన సినిమాను వెయిటింగ్‌లో పెట్టలేనని అన్నాడట. అందుకే సినిమాను ఇష్టం లేకుండానే అనన్య వదిలేసిందని తెలుస్తోంది. కార్తీక్ ఆర్యన్ సినిమా కోసం ముద్దుగుమ్మ అనన్య పాండే ఎక్కువ డేట్లను ఇవ్వడం వల్ల ఇంతియాజ్ సినిమా కమిట్ కాలేక పోయిందట.విభిన్న చిత్రాలను రూపొందించి బాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్స్‌ను అందుకున్న ఇంతియాజ్ అలీ వంటి స్టార్ దర్శకుడి సినిమాను మిస్ చేసుకోవడం అనేది కచ్చితంగా చాలా పెద్ద డ్యామేజ్. ఆయన సినిమాలు ఎన్నో బాలీవుడ్ వద్ద భారీ విజయాలను సొంతం చేసుకున్నాయి. ఆయన దర్శకత్వంలో నటిస్తే మినిమం గ్యారెంటీ సక్సెస్ అనే అభిప్రాయం ఉంటుంది. అలాంటి దర్శకుడి దర్శకత్వంలో అనన్య పాండే ఈ సమయంలో నటించాల్సిన అవసరం ఉంది. కానీ ఆమె ఇప్పుడు సినిమాలో డేట్స్ లేని కారణంగా నో చెప్పాల్సి వచ్చింది. ఆ ప్రాజెక్ట్ ఆలస్యం అయితే అనన్యకి ఛాన్స్ ఏమైనా దక్కేనా చూడాలి.





## చైతన్యని చూస్తే నాన్న గుర్తొచ్చారు..!

నాగ చైతన్య, సాయి పల్లవి జంటగా చందు మొండేటి డైరెక్షన్ లో తెరకెక్కిన సినిమా తండేల్. గీతా ఆర్ట్స్ 2 బ్యానర్ లో బన్నీ వాసు నిర్మించిన ఈ సినిమా లాస్ట్ ఫ్రైడే రిలీజై సూపర్ సక్సెస్ అయ్యింది. ఐతే ఈ సినిమా సక్సెస్ మీట్ నేడు హైదరాబాద్ లో జరిగాయి. ఈ సక్సెస్ మీట్ కి చీఫ్ గెస్ట్ గా కింగ్ నాగార్జున అటెండ్ అయ్యారు. ఈవెంట్ లో భాగంగా నాగార్జున తన ఎనర్జిటిక్ స్పీచ్ తో ఫ్యాన్స్ ని అలరించారు.మైక్ అందుకున్న నాగార్జున సక్సెస్ మీట్ కి వచ్చి చాలా రోజులు అవుతుందని అన్నారు. అరవింద్ గారు కథ విన్న వేళా విశేషం.. చందు తీద్దామన్న వేళా విశేషం.. డీఎస్పీ తో మ్యూజిక్ అనుకున్న వేళా విశేషం.. మిగతా టీం అందరి వేళా విశేషం.. చైతన్యని అడిగిన వేళా విశేషం.. చైతు శోభితని పెళ్లి చేసుకున్న వేళా విశేషం అన్ని బాగున్నాయి. తండేల్ సక్సెస్ చూస్తే చాలా సంతోషంగా ఉంది.సినిమా రిలీజైన రోజు 7న ఢిల్లీలో పీఎం ని కలవడానికి వెళ్లాం. ఫోన్ లు ఆపేశాం. నా దగ్గర ఫోన్ లేదు. ఫోన్ ఆన్ చేయగానే కంగ్రాట్స్ మెసేజ్ లు వస్తున్నాయి. నా కన్నా చైతు కన్నా అక్కినేని అభిమానులు, శ్రేయోభిలాషులు ఎంత ఆనందపడుతున్నారో అర్ధమైందని అన్నారు నాగార్జున.ఈ సినిమా జరగడానికి ముందు అరవింద్ గారికి థాంక్స్. ఈ వయసులో మీరు లవ్ స్టోరీగా చూసి దాన్ని ఎక్కించడం చాలా గొప్ప విషయం. లవ్ స్టోరీగా ఎక్కించి దానికి ఏమేం కావాలో ఫెంటాస్టిక్ గా సెట్ చేశారని అన్నారు నాగార్జున. డైరెక్టర్, మ్యూజిక్, కెమెరా మెన్ ఇలా అన్ని పర్ఫెక్ట్ గా సెట్ చేశారని అన్నారు నాగార్జున. ఇండియన్ సినిమాల్లో మొదటి 100 కోట్ల నిర్మాత అల్లు అరవింద్. గజినీ సినిమాతో ఆయన అది సాధించారని అన్నారు. ఇందాక బన్నీ వాసు అన్నట్టుగా అల్లు అక్కినేని మంచి మాట.. మాకు బాగా సెట్ అయ్యిందని అన్నారు నాగార్జున. బన్నీ వాసు సినిమా మొదలైనప్పటి నుంచి చివరి వరకు అదే కమిట్ మెంట్ తో ఉన్నాడు. చందు అంటే చాలా ఇష్టమని అన్నారు నాగార్జున. తనలోని నటుడిని తీసుకొచ్చావ్ అన్నారు. రాక్ స్టార్ దేవి శ్రీ ప్రసాద్ మాకు ఎన్నో సూపర్ హిట్లు ఇచ్చాడు. దేవికి థాంక్ యు సో మచ్. సాయి పల్లవి ఇంక్రెడిబుల్. చైతన్య, సాయి పల్లవి కాంబినేషన్ బాగుంది. సాయి పల్లవి గురించి ఎంత చెప్పినా తక్కువే. ఆ అమ్మాయి డ్యాన్స్ చేస్తే పది సాయి పల్లవిలు కనబడతారని అన్నారు నాగార్జున. చైతన్య రెండేళ్లుగా ఈ సినిమా చేస్తున్నాడు. షూటింగ్ నుంచి వచ్చినప్పుడల్లా రకరకాలుగా కనిపించాడు. కష్టంగా ఉందా అని అడిగితే.. క్యారెక్టర్ లోకి ఇప్పుడిప్పుడే వెళ్తున్నా అని అన్నాడు. రెండేళ్లు గడ్డం తో కనిపించాడు. ఒకరోజు సముద్రంలో షూట్ చేశాడు. చాలా కష్టంగా ఉందని అన్నాడని నాగార్జున చెప్పాడు. చైతన్య గురించి మాట్లాడుతూ.. నాన్న గారి సినిమాలు చూస్తుంటాం కాబట్టి ఈ సినిమాలో చైతన్యని చూస్తే నాన్న గారు గుర్తొచ్చారని అన్నారు నాగార్జున. ఇక చివరగా 2025లో ఇది ముహూర్తం.. వస్తున్నాం అని నాగార్జున అనగా నాగ చైతన్యతోనే కొడుతున్నాం అనిపించారు నాగార్జున.



## నీల్ తో ఎన్టీఆర్ ..

యంగ్ టైగర్ ఎన్టీఆర్ దేవర తరువాత పవర్ఫుల్ లైనప్ తో సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. ఇక అభిమానులు అత్యంత ఆసక్తిగా ఎదురు చూస్తున్న సినిమాలో ప్రశాంత్ నీల్ ప్రాజెక్ట్ ఒకటి. డ్రాగన్ అనే టైటిల్ పరిశీలనలో ఉంది. ఇక మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తోన్న ఈ పాన్‌ఇండియా మాస్ ఎంటర్‌టైనర్‌పై భారీ అంచనాలున్నాయి. ఈ చిత్రానికి సంబంధించి ముందుగా అనుకున్న షెడ్యూల్‌లు కొంత ఆలస్యమైనా, ఇప్పుడు మేకర్స్ ప్లాన్ చేసిన కొత్త షెడ్యూల్ మొదలయ్యే సమయం వచ్చేసింది. ఇప్పటికే ఎన్టీఆర్ తన వార్ 2 షూటింగ్‌ను చివరి దశకు తీసుకెళ్లిన సంగతి తెలిసిందే. ఆ సినిమా విడుదలైన తర్వాత పూర్తిగా డ్రాగన్ మీద ఫోకస్ పెట్టనున్నాడు. ఈ సినిమా కోసం ప్రశాంత్ నీల్ భారీ స్కెచ్ వేసినట్టు తెలుస్తోంది. భారీ యాక్షన్ బ్లాక్‌లతో రూపొందే ఈ చిత్రం, టెక్నికల్‌గా హై స్టాండర్డ్‌లో ఉండేలా ప్లాన్ చేస్తున్నారు. కథలో ప్రధానమైన ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్ ఎపిసోడ్స్‌ను ఇప్పుడు షూట్ చేయబోతున్నారు. లేటెస్ట్ అప్డేట్ ప్రకారం, ఈ నెల 17 నుంచి డ్రాగన్ షూటింగ్ మొదలవుతోంది. అయితే, ఇది ఒక షార్ట్ షెడ్యూల్ మాత్రమే. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, ఈ షెడ్యూల్‌లో ఎన్టీఆర్ పాల్గొనడం లేదు. ప్రధానమైన కొన్ని ఫైట్, నేచురల్ విజువల్స్‌కు సంబంధించిన కీలక సన్నివేశాలను షూట్ చేయనున్నారు. వికారాబాద్ అడవుల్లో కొన్ని కీలకమైన ఎపిసోడ్స్‌ను ప్లాన్ చేసినట్లు టాక్. హీరో లేకుండానే మొదటి షెడ్యూల్‌ను పూర్తి చేసి, తదుపరి షెడ్యూల్‌లో ఎన్టీఆర్ జాయిన్ అవ్వనున్నారు. ఎన్టీఆర్ గత రెండు సినిమాలలో కూడా ఫారెస్ట్ నేపథ్యం హైలెట్ అయ్యింది. RRR లో కొమరం భీమ్ గా, అలాగే దేవరలో కూడా అడవుల నేపథ్యం బాగా కలిసొచ్చింది. మరోసారి నీల్ తో కూడా అలాంటి బ్యాక్ డ్రాప్ రావడం విశేషం. ప్రశాంత్ నీల్ సినిమాలకు భారీ మేకింగ్, టేకింగ్ స్పెషాలిటీగా మారాయి. కేజీఎఫ్, సలార్ చిత్రాల్లోని విజువల్స్ ఎంత అద్భుతంగా ఉన్నాయో అందరికీ తెలిసిందే. ఆ రేంజ్ టెక్నికల్ టీమ్‌ని డ్రాగన్ కోసం కూడా సిద్ధం చేసుకున్నారు. అడవుల్లో జరిగే ఛేజింగ్ సీక్వెన్స్, యాక్షన్ ఎపిసోడ్స్‌ను గ్రాండ్‌గా ప్లాన్ చేస్తున్నారు. అయితే, ఎన్టీఆర్ ఇందులో కనిపించే లుక్, యాక్షన్ ఎలా ఉండబోతాయనే విషయంపై ఇప్పటి వరకు మేకర్స్ అప్‌డేట్ ఇవ్వలేదు. ఈ చిత్రంలో ఎన్టీఆర్ సరసన రుక్మిణీ వసంత్ హీరోయిన్‌గా నటిస్తున్నట్టు సమాచారం. ఇంకా పలు ముఖ్యమైన క్యారెక్టర్ల కోసం కీలకమైన నటీనటుల ఎంపిక జరుగుతోంది. మైత్రి మూవీ మేకర్స్ ఈ సినిమాకు పెద్ద బడ్జెట్ కేటాయించి, హాలీవుడ్ స్థాయిలో తెరకెక్కించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటికే విడుదల తేదీగా 2026 జనవరి 9ను అనౌన్స్ చేసినప్పటికీ, తాజా షెడ్యూల్ వివరాల ప్రకారం సినిమా అప్పటికి పూర్తవుతుందా లేదా అనేది క్లారిటీ రావాల్సి ఉంది. అయితే, ఫ్యాన్స్ మాత్రం ఈ షెడ్యూల్ ప్రారంభంతో ఎంతో ఉత్సాహంగా ఉన్నారు. ఎట్టకేలకు ఎన్టీఆర్ - ప్రశాంత్ నీల్ సినిమా మొదలవుతోందన్న విషయం ఫ్యాన్స్ లో నూతన జోష్ తీసుకొచ్చింది. మేకర్స్ నుంచి త్వరలోనే అధికారిక అప్‌డేట్ వచ్చే అవకాశముంది.

## టైగర్ తో రౌడి.. బ్లాస్ట్ చేసేలా ఉన్నారు!



టాలీవుడ్‌లో ప్రస్తుతం మోస్ట్ అవైటెడ్ సినిమాల్లో VD12 ఒకటి. విజయ్ దేవరకొండ హీరోగా నటిస్తున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం గురించి అభిమానుల్లో భారీ స్థాయిలో ఆసక్తి నెలకొంది. సినిమా కంటెంట్ ఎలా ఉండబోతోందో అన్న కుతూహలం ఉన్నా, మేకర్స్ ఇప్పటివరకు ఒక్క ఫస్ట్ లుక్ మినహా పెద్దగా అప్డేట్ ఇవ్వలేదు. అయితే ఇప్పుడు మాత్రం VD12 అఫీషియల్ టీజర్ అనౌన్స్‌మెంట్‌తో సినిమా మళ్లీ ట్రెండ్‌లోకి వచ్చింది. ఇప్పటికే విడుదలైన విజయ్ ఫస్ట్ లుక్ పోస్టర్ సినిమాపై అంచనాలు పెంచింది. ఇక ఫిబ్రవరి 12న VD12 టైటిల్ టీజర్ రాబోతుందనే అప్డేట్ అభిమానులను మరింత ఉత్సాహంలో ముంచెత్తుతోంది. ఈ టీజర్ ప్రత్యేకత ఏమిటంటే, యంగ్ టైగర్ ఎన్టీఆర్ తన పవర్‌ఫుల్ వాయిస్‌తో విజయ్ దేవరకొండను ఇంట్రడ్యూస్ చేయనున్నాడు. అంటే విజయ్ పాత్ర వెనుక ఉన్న కథను ఎన్టీఆర్ గొంతుతో చెప్పబోతున్నారన్నమాట. సినిమా ప్రమోషన్స్‌లో ఇది మేజర్ హైలైట్ కానుంది. ఎన్టీఆర్ వాయిస్ ఓవర్‌తో టీజర్ విడుదల చేయడం, సినిమాకు అదనపు హైప్ తీసుకురానుంది. ఎన్టీఆర్ ప్రత్యేకంగా స్టూడియోలో తన వాయిస్ రికార్డ్ చేసినట్లు తెలుస్తోంది, దీనికి సంబంధించిన డబ్బింగ్ వర్క్ ఇప్పటికే పూర్తయిందని సమాచారం. ప్రత్యేకంగా తారక్ తో రౌడి నడుస్తున్న ఫొటో ఒకటి రిలీజ్ చేశారు. బ్యాక్ వ్యూ లో ఇద్దరు కూడా టీజర్ వర్క్ గురించి చాలా సీరియస్ గా మాట్లాడుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇక వారిని చూస్తుంటే టీజర్ తోనే ఏదో బ్లాస్ట్ చేసేలా ఉన్నారని కామెంట్స్ వస్తున్నాయి. విజయ్ దేవరకొండ కెరీర్‌లోనే ఇది ఒక ప్రత్యేకమైన మూవీగా నిలుస్తుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ సినిమాలో విజయ్ దేవరకొండ ఓ పవర్‌ఫుల్ క్యారెక్టర్‌లో కనిపించనున్నాడు. ఇక మరోవైపు రణబీర్ కపూర్ హిందీ వెర్షన్‌కు, సూర్య తమిళ వెర్షన్‌కు వాయిస్ ఓవర్ ఇచ్చారనే వార్తలు కూడా వైరల్ అవుతున్నాయి. ఈ చిత్రానికి మ్యూజిక్ అనిరుధ్ అందిస్తున్నాడు. VD12 చిత్రాన్ని సితార ఎంటర్టైన్మెంట్స్, శ్రీకర స్టూడియోస్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ కలిసి నిర్మిస్తున్నాయి. హీరోయిన్‌గా భాగ్యశ్రీ బోర్సే నటిస్తుండగా రుక్మిణి వసంత్ మరొక కీలక పాత్రలో కనిపించబోతోంది. సినిమాలో స్టార్ క్యాస్ట్ చాలా కొత్తగా ఉంటుందని టాక్. దర్శకుడు గౌతమ్ KGF లాంటి సినిమా తీస్తున్నట్లు ఇదివరకే నిర్మాత నాగవంశీ వివరణ ఇచ్చారు. ఇక ముందుగా ఎన్టీఆర్ పవర్‌ఫుల్ వాయిస్ ఓవర్‌తో టీజర్ ఎలా ఉండబోతోందో చూడాలి.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.